# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

7th ANNIVERSARY CELEBRATIONS



DOWNLOAD APP

విశ్వంవాయిస్

DOWNLOAD

విశ్వంవాయిస్ మొబైల్ యాప్

ముఖ్య విశేషాలు:

* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం

www.viswamvoice.com/download



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 196 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ మంగళవారం 05 మార్చి 2024 పేజీలు : 12 వెల:






## వైసీపీ ఎంపీ అభ్యర్థిగా

# జనసేన ఎమ్మెల్యే

### అమలాపురం నుంచి బరిలో దింపనున్న జగన్!

ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ మరో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. వైసీపీ ఎంపీ అభ్యర్థిగా జనసేన ఎమ్మెల్యే పోటీచేయనున్నట్లు తెలుస్తోంది. అమలాపురం ఎంపీ స్థానం నుంచి జనసేన ఎమ్మెల్యేను బరిలోకి దింపాలని వైసీపీ భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. రాజోలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన తరుపున గెలిచి ఆ తరువాత వైసీపీకి మద్దతు పలుకుతున్న రాపాక వరప్రసాద్‌ను అమలాపురం ఎంపీ అభ్యర్థిగా పరిశీలిస్తున్నట్లు సమాచారం.

### రాజోలు ఎమ్మెల్యే పేరును పరిశీలిస్తున్న వైసీపీ

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీలో ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీలు వ్యూహాలను రచిస్తున్నాయి. ఈ క్రమంలోనే అవతలి పార్టీ అభ్యర్థులను అనుసరించి అవసరమైతే ఇంఛార్జులను మార్చేస్తున్నాయి. మరో చోటకు పంపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమలాపురం ఎంపీ అభ్యర్థి విషయంలో వైసీపీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అమలాపురం ఎంపీ అభ్యర్థిగా జనసేన ఎమ్మెల్యేను బరిలో దించాలని పరిశీలిస్తున్నట్లు సమాచారం. 2019 ఎన్నికల్లో రాజోలు నుంచి జనసేన అభ్యర్థిగా బరిలోకి దిగి గెలిచిన రాపాక వరప్రసాద్ పేరును అమలాపురం ఎంపీ అభ్యర్థిగా వైసీపీ పరిశీలిస్తున్నట్లు సమాచారం.

ప్రస్తుతం అమలాపురం

వివరాలు 2లో..






## 140 కోట్ల మంది

# నా కుటుంబ సభ్యులే..

### ఆదిలాబాద్ సభలో ప్రధాని

**అదిలాబాద్‌, విశ్వం వాయిస్ న్యూస్ :** బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు రెండూ ఒకటేనని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. దోచుకోవడం, అబద్ధాలు చెప్పడం జూట్, లూట్ రెండే కుటుంబ పార్టీలకు తెలుసని ఆయన మండిపడ్డారు. సోమవారం ఆదిలాబాద్‌లో జరిగిన బీజేపీ విజయసంకల్ప సభలో మోదీ ప్రసంగించారు. నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు అని తొలుత మోదీ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. లోక్‌సభ ఎన్నికలకు ఇంకా షెడ్యూలే రాలేదని, ఇది ఎన్నికల సభ కాదని అభివృద్ధి సభ అని చెప్పారు. సభలో మోదీ మాట్లాడుతూ 'తెలంగాణలో టీఆర్ఎస్, బీఆర్ఎస్‌గా మారిన తర్వాత ఎలాంటి మార్పు రాలేదు. బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఏమీ మార్పు రాదు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ కుంభకోణం చేస్తే ఆ స్కామ్ ఫైళ్లను కాంగ్రెస్ తొక్కి పట్టింది. మీరు తిన్నారు. మేమూ తింటాం అని కాంగ్రెస్ అంటోంది. మోదీ గ్యారెంటీపై ప్రస్తుతం దేశంలో చర్చ జరుగుతోంది. మోదీ గ్యారెంటీ అంటే గ్యారెంటీగా పూర్తయ్యే గ్యారెంటీ. వేల కోట్ల

వివరాలు 2లో..



## ఏపీలో మార్పు ఖాయం..

### ప్రశాంత్ కిషోర్

**హైదరాబాద్‌, విశ్వం వాయిస్ న్యూస్ :** త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలపై ప్రముఖ రాజకీయ వ్యూహ కర్త ప్రశాంత్ కిషోర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ లో నేడు జరిగిన ఓ ఈవెంట్ లో పాల్గొన్న ఆయన.. ఏపీ ప్రజలు ఉచిత పథకాల కంటే అభివృద్ధికి పట్టం కడతారని జోస్యం చెప్పారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత

వివరాలు 2లో..

## లంచగొండి ఎమ్మెల్యేలు, ఎంపీలకు

# రక్షణల్లేవ్ !

### సుప్రీం సంచలన తీర్పు..!

**న్యూఢిల్లీ విశ్వం వాయిస్ న్యూస్ :** దేశవ్యాప్తంగా పలు చోట్ల ఓటుకు నోటు తీసుకుంటున్న ప్రజాప్రతినిధుల కేసులు పెరుగుతున్న నేపథ్యంలో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇవాళ సంచలన తీర్పు ఇచ్చింది. గతంలో 1998లో జేఎంఎం ఎంపీల లంచాల కేసులో సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును తిరగరాస్తూ కీలక ఆదేశాలు వెలువరించింది. దీంతో ఇకపై లంచాల కేసుల్లో చిక్కే ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎలాంటి రాజ్యాంగపరమైన రక్షణ లేకుండా కేసుల్ని ఎదుర్కోక తప్పని పరిస్థితి రానుంది. పార్లమెంట్ తో పాటు చట్టసభల్లో

వివరాలు 2లో..





## లొంగిపోయిన జయప్రద..

### ఇక జైలు జీవితమేనా..!

**న్యూఢిల్లీ విశ్వం వాయిస్ న్యూస్ :** బీజేపీ మాజీ ఎంపీ, సినీ జయప్రద కోర్టులో లొంగిపోయారు. దీంతో ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత లోక్ సభ ఎన్నికల్లో జయప్రద బీజేపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ సమయంలో ఆమె ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారు. దీంతో పోలీసులు ఆమె కేసు నమోదు చేశారు. జయప్రదపై రాంపూర్‌లో

వివరాలు 2లో..

## వలంటీర్లను

# తొలగించబోం

### అధికారంలోకొస్తే సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

'రా కదలిరా' ముగింపు సభలో టిడిపి అధినేత చంద్రబాబు



**అనంతపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాయలసీమ ప్రాంతానికి ఏమి చేశారో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురంలో నిర్వహించిన వైసిపి 'సిద్ధం' సభలో

వివరాలు 2లో..



## ఏపీలో పెరిగిన ఎండల తీవ్రత

మార్చి తొలి వారంలోనే అధికంగా ఈ ఏడాది రికార్డ్ స్థాయిలో ఎండలు

ఏపీ ప్రజలకు వాతావరణశాఖ అలర్ట్..

పెరిగిన ఎండల తీవ్రత, ఈ జిల్లాలోనే టాప్

2లో

## ఏపీ టెట్, టీఆర్టీ పరీక్ష షెడ్యూల్‌పై

# వీడిన సస్పెన్స్..

### హైకోర్టు కీలక ఆదేశాలు

ఏపీ టెట్, టీఆర్‌టీ పరీక్షల మధ్య తగినంత సమయం లేకపోవడంతో కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్‌ను పూర్తిగా రద్దు చేసి మరో నూతన షెడ్యూల్ విడుదల చేసేలా చూడాలని కోరారు. అయితే ఈ పిటిషన్‌పై ఇవాళ హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. తీర్పును రిజర్వ్ చేసిన కోర్టు ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తోన్న టెట్, టీఆర్టీ పరీక్షల షెడ్యూల్‌ను మార్చాలని హైకోర్టు ఆదేశించింది. పరీక్షల మధ్య 4 వారాల సమయం ఉండాలని సూచించింది. కాగా, ఏపీ టెట్ హాల్ టికెట్ల విడుదలకు

వివరాలు 2లో..



## నేడు విశాఖలో

# జగన్ పర్యటన

### విజన్ విశాఖ సదస్సులో పాల్గొననున్న సీఎం



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** నేడు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిట్ విశాఖలో పర్యటించనున్నారు. పారిశ్రామిక, వ్యాపార వేత్తల సదస్సుకు సీఎం జగన్ హాజరుకానున్నారు. ఆంధ్రప్రదేశ్ డెవలప్‌మెంట్ పేరుతో ముఖ్యమంత్రి జగన్ కీలక ఉపన్యాసం ఇవ్వనున్నారు . పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

వివరాలు 2లో..



## క్యాన్సర్ భారీన ఇస్రో చీఫ్ సోమనాథ్ ..

**నెల్లూరు, విశ్వం వాయిస్ న్యూస్ :**
నెల్లూరు - భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చీఫ్ సోమనాథ్ క్యాన్సర్ బారినపడ్డారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. సూర్యుడిని అధ్యయనం చేసేందుకు రూపొందించిన 'ఆదిత్య ఎల్ 1 ' ప్రయోగం చేపట్టిన రోజే వ్యాధి నిర్ధరణ అయినట్లు తెలిపారు. ఓ మలయాళం వెబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నట్లు చెప్పారు. 'చంద్రయాన్-3 ప్రయోగం సమయంలోనే ఆరోగ్య సమస్యలు వచ్చాయని, . ఆ సమయంలో దాని గురించి నాకు స్పష్టమైన అవగాహన లేదని అన్నారు. . కానీ, ఆదిత్య-ఎల్1 మిషన్ ప్రయోగించిన తర్వాత చెన్నై వెళ్లి మరిన్ని స్కాన్‌లు చేయించాని తెలిఆపారు.. . నా కడుపులో కణితి పెరిగిందని. మరో రెండు, మూడు రోజుల తర్వాత క్యాన్సర్ అని నిర్ధరణ అయ్యిందని చెప్పారు. అది వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి' అని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడించారు. ఈ విషయం తెలిసిన వెంటనే కుటుంబసభ్యులతో పాటు సహోద్యోగులు షాక్‌కు గురయ్యారన్నారు. 'సెప్టెంబర్ 2, 2023న ఆదిత్య ఎల్1 ప్రయోగం చేపట్టిన తర్వాత ఆపరేషన్ చేయించుకోవాలని వైద్యులు సూచన మేరకు శస్త్రచికిత్సతోపాటు కీమోథెరపీ కూడా చేయించుకున్నానని చెప్పారు%ా% మొత్తంగా నాలుగు రోజులే ఆసుపత్రిలో ఉన్నానని, . ఐదోరోజు నుంచి ఇస్రోలో రోజూవారీ బాధ్యతల్లో నిమగ్నమయ్యాయని అన్నారు..



## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మార్చి నుంచే డీఏ పెంపు

**న్యూఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :**
7వ వేతన సంఘం సిఫారసుల ప్రకారం జనవరి 2024 నుంచి పెరగాల్సిన డీఏ కోసం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. ఎప్పుడెప్పుడా అని చూస్తున్న డీఏ పెంపుపై ఎట్టకేలకు క్లారిటీ వచ్చేసింది. మార్చ్ నెల జీతం భారీగా అందుకోనున్నారు. ఓ వైపు డీఏ పెంపు, మరోవైపు జీతంలో పెరుగుదల ఉంటుంది. జనవరి, ఫిబ్రవరి రెండు నెలల ఎరియర్లతో సహా అందుకోనుండటంతో ఒకేసారి భారీ మొత్తం అందుకోనున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతం ఈసారి 4 శాతం పెరగనుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏడాదిలో రెండుసార్లు డీఏ పెరుగుతుంది. మొదటిది జనవరి నెలలో ఉంటే, రెండవది జూలై నెలలో ఉంటుంది. గత ఏడాది అంటే 2023 జూలై డీఏ పెంపు 4 శాతం ప్రకటన అక్టోబర్ నెలలో వెలువడింది. దీపావళి కానుకగా ఎరియర్లతో పాటు జమ అయింది. దాంతో డీఏ 46 శాతానికి చేరుకుంది. ఇక ఈ ఏడాది జనవరిలో పెరగాల్సిన డీఏ కోసం ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. ఏఐసీపీఐ ఇండెక్స్ ప్రకారం ఈసారి మరో 4 శాతం డీఏ పెరగవచ్చు. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈ డీఏ ప్రకటన మార్చ్ నెలలోనే ఉంటుంది. అంటే మార్చ్ నెల జీతంతో పాటు రెండు నెలల ఎరియర్లు కూడా కలుపుకుని అందుకోనున్నారు. అంటే మార్చ్ జీతం ఈసారి భారీగా అందనుంది. ఏఐసీపీఐ ఇండెక్స్‌ను ప్రతి నెలా కేంద్ర కార్మిక శాఖ జారీ చేస్తుంటుంది. ఇప్పుడు మరో 4 శాతం డీఏ పెరిగితే అది కాస్తా 50 శాతానికి చేరుకోనుంది. ఈ నెలలోనే హోలీకు ముందే డీఏ పెంపుపై ప్రకటన చేయనుంది కేంద్ర ప్రభుత్వం. అంటే మార్చ్ నెల జీతంతో పాటు జనవరి, ఫిబ్రవరి, మార్చ్ నెలల 4 శాతం డీఏ ఎరియర్లు అందనున్నాయి. కేంద్ర ప్రభుత్వం డీఏ పెంపు నిర్ణయంతో 48.67 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 67.95 లక్షల పెన్షనర్లకు ప్రయోజనం కలగనుంది.

## బీఎస్ఎఫ్‌లో తొలి మహిళా స్నైపర్






**బంగ్లాదేశ్, విశ్వం వాయిస్ న్యూస్ :**
పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో నిత్యం గస్తీ కాస్తూ.. శత్రుమూకల నుంచి దేశాన్ని రక్షించడంలో బీఎస్ఎఫ్‌ది ప్రధాన పాత్ర. ఇంతటి కీలక దళంలో మొట్టమొదటి మహిళా స్నైపర్‌గా హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన సుమన్ కుమారి చరిత్ర సృష్టించారు. ఇండోర్‌లోని సెంట్రల్ స్కూల్ ఆఫ్ వెపన్స్ అండ్ ట్యాక్టిక్స్ (సీఎస్‌డబ్ల్యూటీ)లో కఠిన శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన ఆమె.. ఇటీవలే 'ఇన్‌స్ట్రక్టర్ గ్రేడ్' పొందారు. మాటువేసి, దూరం నుంచే శత్రువుపైకి గురితప్పకుండా కాల్పులు జరిపేవారిని 'స్నైపర్'లుగా పేర్కొంటారు....

# ఏపీలో పెరిగిన ఎండల తీవ్రత

### మార్చి తొలి వారంలోనే అధికంగా ఈ ఏడాది రికార్డ్ స్థాయిలో ఎండలు
### ఏపీ ప్రజలకు వాతావరణశాఖ అలర్ట్..
### పెరిగిన ఎండల తీవ్రత, ఈ జిల్లాలోనే టాప్




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**
ఏపీలో ఎండలు మండిపోతున్నాయి. వారం రోజులుగా ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. వచ్చే వేసవి తీవ్రంగానే ఉంటుందని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. దక్షిణాది రాష్ట్రాలతోపాటు ఏపీలోనూ ఉష్ణతాపం తీవ్రంగానే ఉంటుందని.. మార్చి నుంచి మే వరకు మూడు నెలలు వేసవి సీజన్‌గా పరిగణిస్తారు. ఈ మూడు నెలల్లోకెల్లా మే నెలలో ఉష్ణతీవ్రత అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ వేసవిలో ఉష్ణోగ్రతలు సాధారణంకంటే 5%--%8 డిగ్రీల వరకు ఎక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈసారి వడగాడ్పులు, తీవ్ర వడగాడ్పుల ప్రభావం అధికంగా ఉంటుందని చెబుతున్నారు. గతేడాది జూన్ నాలుగో వారం వరకు వేసవి తీవ్రత కొనసాగింది. ఈ వేసవిలో 2019 నాటి ఉష్ణోగ్రతలు పునరావృతం కావచ్చని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ ఎండాకాలంలో ఉష్ణతీవ్రత కోస్తాంధ్రలో ఎక్కువగా ఉంటుంది అంటున్నారు. ఏపీలో మార్చి మూడో వారం నుంచే ఉష్ణోగ్రతల తీవ్రత పెరుగుతూ వడగాడ్పులలకు అవకాశం ఉందంటున్నారు. రాత్రి ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే ఎక్కువగా రికార్డవుతాయని ఐఎండీ అంచనా వేస్తోంది. సాధారణంగా పగటి పూట అధిక ఉష్ణోగ్రతలు నమోదైనా రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదైతే వాతావరణం కాస్త చల్లబడి ఉపశమనం కలిగిస్తుంది. కానీ.. ఈ ఏడాది అందుకు భిన్నంగా రాత్రి ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతాయంటున్నారు. ఎల్‌నినో పరిస్థితులు కూడా జూన్ ఆరంభం వరకు కొనసాగే అవకాశం ఉన్నందున అప్పటివరకు అధిక ఉష్ణతాపం, వడగాడ్పులు కొనసాగనున్నాయి. నైరుతి రుతు పవనాలు ప్రవేశించే వరకు ఎల్‌నినో ఉంటుందని అంచనా వేస్తున్నారు. అనంతపురంలో శనివారం 41.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఇది సాధారణం కంటే 4.6 డిగ్రీలు అధికం. కర్నూలు, నంద్యాల, నందిగామ తదితర ప్రాంతాల్లో 40 డిగ్రీలకు చేరువలో ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. మరికొద్ది రోజుల్లోనే రాష్ట్రంలో పలుచోట్ల 40 డిగ్రీలకు చేరుకుంటాయని అంచనా వేస్తున్నారు. ఎండలు ఉపశమనం పొందటానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలిని ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు.

## వలంటీర్లను తొలగించబోం

(మొదటిపేజీ తరువాయి)
చెప్పలేకపోయారని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల్లో ఏ ఒక్కటీ పూర్తవలేదని విమర్శించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.64 వేల కోట్లు ఖర్చు పెట్టామని వివరించారు. అధికారంలోకొస్తే గ్రామ/వార్డు సచివాలయాల వలంటీర్లను తొలగించబోమన్నారు. ఈ విషయాన్ని వారికి టిడిపి నాయకులు, కార్యకర్తలు తెలియజేయాలని సూచించారు. టిడిపి చేపట్టిన 'రా%ా% కదలిరా' ముగింపు కార్యక్రమం సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి వేలాదిగా జనసమీకరణ చేశారు. ఈ సభలో చంద్రబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ వెయ్యి కోట్ల రూపాయలతో హోర్డింగులు వేయించుకొని ప్రచారం చేసుకున్నారనే తప్ప, రాయలసీమ ప్రాంతానికి చేసిన మేలు ఏమీ లేదని విమర్శించారు. తాము గొల్లపల్లి, చెర్లోపల్లి ప్రాజెక్టులను పూర్తి చేసి నీటిని అందించామని, కియా పరిశ్రమను తీసుకొచ్చి ఈ ప్రాంతానికి ఉపాధి అవకాశాలు కల్పించామని వివరించారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ఇస్తామన్న జాబ్ కేలండర్ ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసగించదన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఏడాదికి నాలుగు లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తామని, నిరుద్యోగులకు నెలకు మూడు వేల రూపాయల చొప్పున భృతి ఇస్తామని హామీ ఇచ్చారు. వివేకానందరెడ్డిని ఎవరు హత్య చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. చెల్లి సునీత అడుగుతున్న దానికి సమాధానం చెప్పలేని స్థితిలో జగన్ ఉన్నారని దుయ్యబట్టారు. హంతకులు రాజకీయాల్లో కొనసాగడం అవసరమా? అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వస్తే సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే 40 రోజుల్లో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా వైసిపి నాశనం చేసిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోపు సిపిఎస్ రద్దు చేస్తామని ఉద్యోగులకు ఇచ్చిన హామీపైనా, దళిత డ్రైవరును హత్య చేసి డోర్ డెలివరీ చేయడంపైనా, మద్యం నియంత్రణ చేస్తామని విచ్చలవిడిగా విక్రయాలు పెంచడంపైనా, ఏటా జాబ్ కేలండర్ ఇస్తామని ఇచ్చిన హామీపైనా, మూడు రాజధానుల పేరుతో ఏ రాజధానీ లేకుండా చేయడంపైనా సమాధానం చెప్పడానికి జగన్ సిద్ధమేనా? అని ప్రశ్నించారు. ఈ సభలో మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, కాలవ శ్రీనివాసులు, శ్రీసత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారథి, టిడిపి నాయకులు పరిటాల శ్రీరామ్, కందికుంట వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీ పోల్చుకోవడానికి వైసీపీకి ఏముందని వ్యాఖ్యలు**

ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుకొండలో ఏర్పాటు చేసిన రా కదలిరా సభలో టీడీపీ అధినేత చంద్రబాబు సీఎం జగన్ పై ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రజలంతా అంటున్నారని పేర్కొన్నారు. అహంకారంతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వ్యక్తిని ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 100 సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని స్పష్టం చేశారు. టీడీపీతో వైసీపీకి పోలికే లేదని అన్నారు. జగన్ మోహన్ రెడ్డికి మరొక్కసారి చెబుతున్నా... ఏంచేశారని మీరు టీడీపీతో పోల్చుకుంటారు? అని ప్రశ్నించారు.
"జగన్ మార్కు అంట... బాబాయ్ హత్య నీ మార్కు! రక్త చరిత్ర... నీ మార్కు! సొంత చెల్లి పుట్టుకపై నీచపు ప్రచారం చేయడం నీ మార్కు! అమ్మను గెంటేయడం నీ మార్కు!" అని విమర్శించారు. "బాబాయ్ ని చంపి గుండెపోటు ఉన్నారు... పనికిమాలిన సాక్షి ఇక్కడే ఎక్కడో ఉండి ఉంటుంది... ఆ రోజు ఆ టీవీ చానల్ లో వచ్చిందా, లేదా? ఆ తర్వాత గొడ్డలిపోటు అన్నారా, లేదా? నాకు తెలియకముందే గొడ్డలిపోటు అన్నారు... ఆ గొడ్డలి ఎవరిచ్చారు జగనన్నా? అని చెల్లి అడుగుతోంది. దీనిపై సీబీఐ విచారణ కావాలన్నావా, లేదా? ఆ తర్వాత మళ్లీ సీబీఐ వద్దని నాటకాలు ఆడావా, లేదా? సీబీఐ అధికారులపైనే కేసులు పెట్టావా, లేదా? సీబీఐ విచారణ వేయమని వాళ్ల చెల్లెలే అడిగింది. అందుకు నాకేమీ బాధ లేదు... 11 కేసులు ఉన్నాయి, ఇది కూడా వేస్తే 12వ కేసు అవుతుంది... అవినాశ్ రెడ్డి బీజేపీలోకి వెళ్లిపోతాడు కాబట్టి నేను విచారణ వెయ్యలేనని చెప్పిన దొంగ ఎవరు?" అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.

## అవాస్తవ కథనాలు ప్రచురించే పత్రికలకు ఏపీ ప్రభుత్వం వార్నింగ్..!




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**
రాష్ట్ర సచివాలయంను ప్రైవేట్ బ్యాంకుకు తాకట్టు పెట్టి రుణం పొందారంటూ పలు ప్రధాన పత్రికల్లో వచ్చిన వార్త అవాస్తవమని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రచురితమైన కథనం పూర్తిగా సత్యదూరం. రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ నుంచి ఈవిషయమై ఏపీ సీఆర్డీఏకు ఎటువంటి ప్రతిపాదనలు రాలేదు. కన్సార్టియం బ్యాంకులు, హడ్కోల నుంచి ఏపీ సీఆర్డీఏ పొందిన రుణాన్ని ముఖ్యమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగించటం జరిగిందని ప్రభుత్వం విడుదల చేసిన నోట్ స్పష్టం చేస్తోంది. రాష్ట్ర సచివాలయంలోని ఐదు భవనాలు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు తాకట్టుపెట్టినట్లు వచ్చిన వార్త పూర్తిగా వాస్తవ విరుద్ధం. ఐసీఐసీఐ, హెడ్ డీఎఫ్సీ బ్యాంకుల నుండి ఏపీ సీఆర్డీఏ ఎటువంటి రుణాన్ని పొందలేదని సంస్థ అకౌంట్స్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు నివేదించటం జరిగింది. రాయపూడిలోని అఖిల భారత సర్వీసు అధికారుల క్వార్టర్స్ జీవోఎంఎస్ నెంబరు: 332, తేదీ: 15.10.2018 ప్రకారం 2,060 కోట్ల రూపాయల రుణాన్ని కన్సార్టియం బ్యాంకులు అయినటువంటి (యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడా మరియు ఇండియన్ బ్యాంకులు) మంజూరు చేశాయి. ఇందులో రూ.1,955 కోట్లు మాత్రమే ఇప్పటి వరకు సీఆర్డీఏకు రిలీజ్ చేయటం జరిగిందని ప్రభుత్వం విడుదల చేసిన నోట్‌లో పేర్కొంది. 2017వ సంవత్సరంలో హడ్కో రూ.1275 కోట్లను మౌలిక సదుపాయాల కొరకు రుణాన్ని మంజూరు చేసింది. అందులో రూ.1,151 కోట్లు మాత్రమే సీఆర్డీఏకు రిలీజ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కంఫర్ట్ లెటర్ జారీ చేయటం జరిగింది. ఏపీ సీఆర్డీఏ సచివాలయ భవనాలను తాకట్టు పెట్టి ఎటువంటి రుణమూ పొందలేదని స్పష్టం చేసిన ప్రభుత్వం,ఇటువంటి నిరాధారమైన కథనాన్ని ప్రచురించటంపై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయటం జరుగుతుంది హెచ్చరించింది.

ఇదిలా ఉంటే టీడీపీ అధినేత చంద్రబాబు, మాజీ మంత్రి నారా లోకేష్‌లో ఇదే విషయమై ఎక్స్ (ట్విటర్)లో పోస్టు చేశారు. సెక్రటేరియట్‌ను తాకట్టు పెట్టి రుణం తీసుకోవడమనేది ఎక్కడా వినలేదని జగన్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. గౌరవప్రదమైన హోదాలో ఉండి ప్రజలకు అవాస్తవాలు చేరవేయడం సరికాదని ప్రభుత్వం మండిపడింది.

## వైసీపీ ఎంపీ అభ్యర్థిగా జనసేన ఎమ్మెల్యే..

(మొదటిపేజీ తరువాయి)
ఎంపీగా చింతా అనురాధ ఉన్నారు. అయితే మరోసారి ఆమెకు ఎంపీ టికెట్ ఇవ్వకపోవచ్చనే ప్రచారం నడుస్తోంది. ఆమె స్థానంలో రాపాక వరప్రసాద్‌ను బరిలో నిలపాలని వైఎస్ జగన్ భావిస్తున్నట్లు సమాచారం. 2019 ఎన్నికల్లో రాజోలు నుంచి గెలిచిన రాపాక వరప్రసాద్ .. ఆ తర్వాత వైసీపీకి మద్దతు పలికి ఆ పార్టీకి సపోర్టుగా కొనసాగుతున్నారు. అయితే ఈసారి కూడా రాజోలు నుంచి రాపాక బరిలోకి దిగడం ఖాయమని ఆయన అనుచరులు భావించారు. అయితే ఊహించని విధంగా.. రాజోలు నుంచి కాకుండా రాపాకను అమలాపురం ఎంపీగా బరిలో నిలపాలని వైసీపీ పరిశీలిస్తోంది. అయితే రాజోలు నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేయాలని రాపాక వరప్రసాద్ భావిస్తున్నారట. మరి ఏమవుతుందోనేదీ కొన్ని రోజుల్లో తెలిసిపోతుంది. ఇదే సమయంలో టీడీపీలోనూ అమలాపురం ఎంపీ టికెట్ గురించి గట్టిపోటీ నడుస్తోంది. లోక్‌సభ మాజీ స్పీకర్, దివంగత నేత బాలయోగి కుమారుడు హరీష్ మాధుర్ అమలాపురం ఎంపీ సీటును ఆశిస్తున్నారు. గత ఎన్నికల సమయంలో అమలాపురం ఎంపీ అభ్యర్థిగా టీడీపీ నుంచి పోటీ చేసిన హరీష్ మాధుర్.. ఓటమిపాలయ్యారు. మరోసారి అక్కడి నుంచే బరిలో నిలవాలని ఆలోచిస్తున్నారు. ఇదే సమయంలో మాజీ ఎంపీ బుచ్చిబాబు కుమార్తె సత్యశ్రీ సైతం ఈ సీటు మీద ఆశలు పెట్టుకున్నారు. సత్య శ్రీ ఇటీవలే టీడీపీలో చేరారు. ఈ నేపథ్యంలో టీడీపీలో అమలాపురం ఎంపీ అభ్యర్థి ఎంపిక వ్యవహారం కత్తిమీద సాముగా మారింది.

## 140 కోట్ల మంది నా కుటుంబ సభ్యులే..

(మొదటిపేజీ తరువాయి)
అభివృద్ధి పనులకు ఇవాళ శంకుస్థాపన చేసుకున్నాం. దేశంలో అభివృద్ధి ఉత్సవం జరుగుతోంది. తెలంగాణప్రజల మధ్య ఈ ఉత్సవం జరుపుకోవడానికి నేను ఇక్కడికి వచ్చా. బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి ఉత్సవం చేస్తోంది. ఈ పదిహేను రోజుల్లో వివిధ రాష్ట్రాల్లో రెండు ఐఐటీలు, 3 ఐఐఎంలు, ఒక్క ఐఐఎస్, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాం. ఇప్పుడు చెప్పండి ఇది అభివృద్ధి ఉత్సవం అవునా కాదా.. ఎన్నికలు వచ్చినపుడు ఎన్నికల గురించి చూసుకుందాం. నిన్న మంత్రి వర్గం, అధికారులు అందరం కలిసి రోజంతా వికసిత్ భారత్ గురించి చర్చించాం. వికసిత్ భారత్‌పై 15 లక్షల మంది ప్రజలు తమ సూచనలు చేశారు. ఇప్పటికి 3 వేల సమావేశాలు పెట్టాం. 11 లక్షల మంది వికసిత్ భారత్‌లో భాగస్వాములయ్యారు. తెలంగాణలోని గ్రామగ్రామంలో యువకులు, మహిళలు, రైతులు, కార్మికులు అందరూ కలిసి అబ్ కీ బార్.. చార్ సౌ పార్ అని నినదిస్తున్నారు. అబ్ కీ బార్ నాలుగు వందలపైన.. బీజేపీకి ఓటు వెయ్యాలి. రాంజీగోండు, కొమురం భీములు పుట్టిన భూమి ఇది. వాళ్లు స్వాతంత్రం కోసం పోరాడారు. బీజేపీ రాకపోతే ఆదివాసి మహిళ దేశానికి రాష్ట్రపతి అయ్యేదా. భగవాన్ బిర్సాముండా పుట్టినరోజును అధికారికంగా జరుపుకునే వాళ్లమా. హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న ట్రైబల్ మ్యూజియమ్‌కు రాంజీ గోండు పేరు పెడుతున్నాం. కుటుంబ పార్టీలకు ఇది సహించదు. మేం జాతి కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా వారు అడ్డుపడుతున్నారు. బీజేపీ ఆదివాసిల కోసం పనిచేస్తోంది. ఆదివాసీల కోసం బీజేపీ పీఎంజన్‌మన్‌యోజన ప్రారంభించింది. తెలంగాణలో సమ్మక్కసారక్క ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నాం. మోదీకి గ్యారెంటీపై దేశంలో ప్రస్తుతం చర్చ నడుస్తోంది. మోదీ గ్యారెంటీ అంటే గ్యారెంటీగా పూర్తి అయ్యే గ్యారెంటీ. తెలంగాణ రైతుల కోసం పసుపు బోర్డు ఇచ్చాం. పసుపు రైతులకు అన్ని రకాల మద్దతు ఇస్తాం. తెలంగాణకు ఒక మెగాటెక్స్‌టైల్ పార్కు ఇచ్చాం. నా జీవితం తెరిచిన పుస్తకం.

**దేశమంతా నా కుటుంబమే..**

నేను చిన్నప్పుడు ఒక కలతో ఇళ్లు విడిచిపెట్టా. దేశ ప్రజల కోసం జీవించాలని ఇళ్లు విడిచిపెట్టా. మీ కలల కోసమే నా సంకల్పం. నాకు ప్రత్యేక కలలు ఏమీ లేవు. ఇందుకే దేశంలోని కోట్ల మంది నన్ను వారి కుటుంబ సభ్యుడు అని అనుకుంటారు. 140 కోట్ల మంది నా కుటుంబ సభ్యులే. నా దేశం నా కుటుంబం అన్న భావనతో మీ కోసం నేను జీవిస్తున్నా. అందుకే దేశం ఈరోజు నాది మోదీ కుటుంబమే(మై హూ మోదీకా పరివార్) అని చెబుతోంది. అయోధ్య రామ మందిరంలో బంగారు దర్వాజ, మందిరంలోని బంగారు ధ్వజ స్తంభం నిర్మాణంలో తెలంగాణ పాత్ర ఉంది. రామ్‌లల్లా ఆశీర్వాదం తెలంగాణ ప్రజలపై ఉంటుంది. వికసిత్ తెలంగాణ లక్ష్యాన్ని మేం తప్పకుండా పూర్తిచేస్తాం. రానున్న 25 ఏళ్లలో కష్టపడి దేశాన్ని ప్రపంచంలోనే అగ్ర దేశాల్లో ఒకటిగా తయారు చేయాలి. మీ ఆశీర్వాదం నాకు కావాలి. మీ ప్రేమ కావాలి' అని మోదీ తన ప్రసంగాన్నిముగించారు.

## ఏపీలో మార్పు ఖాయం.

(మొదటిపేజీ తరువాయి)
చంద్రశేఖర్ రావు ని, జగన్ ఫాలో అవుతున్నారని.. తెలంగాణలో కేసీఆర్ కి ఎదురైన పరాభవమే ఆంధ్రలో జగన్ కూడా ఎదుర్కొంటారన్నారు. ఉచిత పథకాల ద్వారా ప్రజలకు డబ్బు పంచి ఎన్నికల్లో గెలుస్తామనుకోవడం మూర?త్వం అంటూ కౌంటర్ విసిరారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ విజయం సాధించే అవకాశాలున్నాయన్నారు

## లంచగొండి ఎమ్మెల్యేలు, ఎంపీలకు రక్షణల్లేవ్ !

(మొదటిపేజీ తరువాయి)
లంచాలు తీసుకున్నట్లు నిరూపణ అయితే ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రాసిక్యూషన్ ఎదుర్కొని తీరాల్సిందేనని సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల సుప్రీంకోర్టు ధర్మాసనం ఇవాళ సంచలన తీర్పు ఇచ్చింది. గతంలో 1998లో ఐదుగురు జేఎంఎం ఎంపీలు పీవీ నరసింహారావు నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా ఓట్లు వేసేందుకు లంచాలు తీసుకున్నట్లు నిరూపణ అయినా ఎంపీ, ఎమ్మెల్యేలకు ప్రత్యేక రక్షణ ఉంటుందంటూ అప్పట్లో సుప్రీంకోర్టులో ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. దాన్ని ఇప్పుడు సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

1998లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని 105, 194 ఆర్టికల్స్ కు వ్యతిరేకంగా ఉందని సీజేఐ నేతృత్వంలోని బెంచ్ అభిప్రాయపడింది. ఈ రెండు ఆర్టికల్స్ ప్రజాప్రతినిధులు తమ విధుల్ని ఎలాంటి భయం లేకుండా నిర్వర్తించేందుకు చట్టపరమైన రక్షణ కల్పిస్తున్నాయి. కానీ లంచం తీసుకున్నట్లు నిరూపణ అయినప్పుడు ప్రాసిక్యూషన్ చేయకుండా నిరోధించలేవని పీవీ నరసింహారావు కేసును సీజే చంద్రచూడ్ గుర్తుచేశారు.

పార్లమెంటు ఎంపీలు, ఎమ్మెల్యేలకు కల్పించిన రక్షణ లంచాల విషయంలో వర్తించదని ఆయన తెలిపారు. అవినీతి, చట్టసభ సభ్యుల లంచాలు భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య పనితీరును నాశనం చేస్తుందన్నారు. రాజ్యసభ ఎన్నికల్లో ఓటు వేయడానికి ఒక ఎమ్మెల్యే లంచం తీసుకుంటే అవినీతి నిరోధక చట్టం కింద కూడా బాధ్యులని సీజే ధర్మాసనం పేర్కొంది.

## లొంగిపోయిన జయప్రద..

(మొదటిపేజీ తరువాయి)
రెండు కేసులు నమోదయిన సంగతి తెలిసిందే. ఈ కేసులకు సంబంధించి కోర్టు జయప్రదకు చాలాసార్లు నోటీసులిచ్చింది. అయినప్పటికీ ఆమె విచారణకు హాజరు కాలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రాంపూర్ కోర్టు జయప్రదపై అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. అప్పటి నుంచి జయప్రద తప్పించుకుని తిరుగుతున్నారు. జయప్రదపై కోర్టు ఏడుసార్లు నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ అయ్యాయి. ఫిబ్రవరి 27న నటి జయప్రద పరారీలో ఉన్నట్ ఈ మేరకు రాంపూర్ కోర్టులు ప్రకటించింది. ఆమెపై సీఆర్పీసీ 82 సెక్షన్ కింద చర్యలు తీసుకుంటూ, ఒక డిప్యూటీ ఎస్పీ నేతృత్వంలో ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఆరో తేదీలోగా జయప్రదను కోర్టులో హాజరుపరచాలని రాంపూర్ పోలీసులను ఆదేశించింది. దీంతో జయప్రద సోమవారం కోర్టులో లొంగిపోయారు. 1976లో విడుదలైన భూమి కోసం సినిమాలో మూడు నిమిషాలు నిడివికల ఒక పాట ద్వారా జయప్రద చిత్రసీమకు పరిచమయ్యారు. అలా మొదలైన ఈమె సినీ ప్రస్థానం 2005 వరకు మూడు దశాబ్దాలలో ఆరు భాషల్లో కొనసాగింది. జయప్రద తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ, బెంగాలి భాషాల్లో 300లకు పైగా సినిమాల్లో నటించారు. ఈమె 1986 జూన్ 22న సినీనిర్మాత శ్రీకాంత్ నహతాను పెళ్లి చేసుకున్నారు. 1994 అక్టోబర్ 10 న తెలుగుదేశం పార్టీలో చేరి రాజకీయరంగ ప్రవేశము చేశారు. 1996 ఏప్రిల్ లో తెలుగుదేశం పార్టీ తరపున రాజ్యసభకు ఎన్నికయ్యారు. జయప్రద ములాయం సింగ్ యాదవ్ సమాజ్‌వాదీ పార్టీలో చేరి ఆంధ్ర నా జన్మ భూమి కానీ ఉత్తర ప్రదేశ్ నా కర్మభూమి అన్న నినాదముతో ఉత్తర ప్రదేశ్ లోని రాంపూర్ నియోజవర్గము నుంచి 2004 మే 13న లోక్ సభకు ఎన్నికైయ్యారు. ఎస్పీకి కూడా రాజీనామా చేశారు.

## ఏపీ టెట్, టీఆర్టీ పరీక్ష షెడ్యూల్‌పై వీడిన సస్పెన్స్..

(మొదటిపేజీ తరువాయి)
పాఠశాల విద్యా శాఖ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నెల 23 నుంచి హాల్ టికెట్లను అభ్యర్థులకు అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## నేడు విశాఖలో జగన్ పర్యటన

(మొదటిపేజీ తరువాయి)
చేయనున్నారు. అనంతరం భవిత పేరుతో కొత్త కార్యక్రమం ప్రారంభించనున్నారు. జగన్ విశాఖ పర్యటన వివరాలను మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. రెండు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సీఎం జగన్ వైజాగ్‌లో పర్యటన చేస్తున్నారని ఆయన వెల్లడించారు. విజన్ వైజాగ్ పేరుతో సీఎం జగన్ పారిశ్రామిక వేత్తలతో సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి వివిధ రంగాలకు 2000 మంది ప్రముఖులు హాజరవుతారన్నారు. ఉత్తరాంధ్రలో జరిగిన అభివృద్ధిని వివరిస్తారని.. విశాఖను ఒక గ్లోబల్ సిటీగా మార్చాలనేది సీఎం ఆలోచన అని చెప్పారు. ఈస్ట్ కోస్ట్ కు గేట్ వేగా వైజాగ్‌ను చూడాలనేది సీఎం ఉద్దేశమని మంత్రి తెలిపారు. విశాఖ నగరాన్ని మరింతగా అభివృద్ధి చేయాలని విజన్ విశాఖ పేరుతో ప్రసంగిస్తారన్నారు. గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు ద్వారా గ్రౌండ్ అయిన పెట్టుబడుల వివరాలను సీఎం జగన్ తెలియజేస్తారని మంత్రి చెప్పారు. విశాఖ అభివృద్ధికి సంబంధించి విజన్ విశాఖ డాక్యుమెంట్‌ను సీఎం జగన్ విడుదల చేస్తారని వెల్లడించారు.1500 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని మంత్రి స్పష్టం చేశారు. 100 కోట్ల రూపాయలతో నిర్మించే నూతన జీవీఎంసీ భవన్‌కు శంకుస్థాపన సీఎం జగన్ చేయనున్నారని చెప్పుకొచ్చారు. 7 కోట్ల రూపాయలతో స్కిల్ సెంటర్స్‌కు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. 7వ తేదీన అనకాపల్లిలో ఆసరా 4వ విడత కార్యక్రమంను ప్రారంభిస్తారని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఈ సందర్భంగా చెప్పారు.

# ఎడిటర్ వాయిస్

## దిద్దుబాటు !

కేరళ లోకాయుక్త (సవరణ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారంనాడు ఆమోద ముద్ర వేయడం హర్షణీయం. కేరళ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులపై సంతకం చేయడానికి మొండిగా నిరాకరించి మోకాలడ్డిన గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ వైఖరికి ఇది చెంపపెట్టుగా భావించవచ్చు. ప్రజలెన్నుకున్న అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు ఆమోదం కోసం సుప్రీం కోర్టు గడపతొక్కి న్యాయ పోరాటం సాగించిన కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వానికిది ఘన విజయం. ఈ కేసు విచారణ సందర్భంగా గవర్నర్ తీరును సుప్రీం ధర్మాసనం తీవ్రంగా ఆక్షేపించడం, ”రెండేళ్లుగా గవర్నర్ ఏం చేస్తున్నారు? బిల్లులు ఎందుకు నిలిపి ఉంచారు? ఇంతకాలం పాటు బిల్లులను తొక్కిపట్టడానికి కారణం ఎందుకు చెప్పలేదు? చట్టాలను రూపొందించే శాసనసభల అధికారాల్లో జోక్యం చేసుకునే విధంగా గవర్నర్ అధికారాలను దుర్వినియోగం చేయరాదు.” అని సాక్షాత్తూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాల తరువాత కూడా గవర్నర్ ఖాన్ బిల్లులను ఆమోదించకుండా వాటిని రాష్ట్రపతికి పంపారు. మార్చి మూడోవారంలో సుప్రీం కోర్టులో ఆ కేసు విచారించనుండగా లోకాయుక్త బిల్లును రాష్ట్రపతి ఇప్పుడు ఆమోదించారు. కేంద్ర న్యాయ శాఖ క్లియరెన్స్ ఇవ్వడం ద్వారా ఆ బిల్లు రాజ్యాంగ విరుద్ధమన్న గవర్నర్ వాదన అసంబద్ధమని తేలిపోయింది. గవర్నర్ అపచారాన్ని రాష్ట్రపతి సరిదిద్దినట్టు అనుకోవచ్చు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు సాధ్యమైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలి. ద్రవ్య బిల్లులు మినహా మిగతావాటిని నిలుపుదల (విత్‌హోల్డ్) చేయడం, లేదా రాష్ట్రపతికి పంపడం చేయవచ్చు. నిలుపుదల చేస్తే ఏవైనా సెక్షన్లను సవరించడం గురించి లేదా బిల్లు మొత్తాన్ని పున:పరిశీలించాలంటూ వీలైనంత త్వరగా శాసనసభకు పంపాలి. శాసన సభ అదే బిల్లును తిరిగి ఆమోదించి పంపితే గవర్నర్ తప్పక ఆమోద ముద్ర వేయాలని ఈ ఆర్టికల్ స్పష్టంగా పేర్కొంది. అంటే ప్రజల చేత ఎన్నికైన శాసనసభ చేసిన బిల్లులను చట్ట రూపం దాల్చకుండా చేసే హక్కు, అధికారం గవర్నర్‌కు లేవని రాజ్యాంగం తేల్చి చెప్పింది. రాజ్యాంగ నిర్ణాయక సభ చర్చలను పరిశీలించినా రాష్ట్ర పాలనలో గవర్నర్ పాత్ర అలంకార ప్రాయమైనదనీ, ప్రజలెన్నుకున్న అసెంబ్లీ, ఆ ప్రాతిపదికన ఏర్పడిన ప్రభుత్వానిదే నిర్ణయాత్మక పాత్ర అని తేటతెల్లమవుతుంది. పంజాబ్, కేరళ, తమిళనాడు ప్రభుత్వాల కేసు విచారణ సందర్భంగా గవర్నర్లు ఎన్నికైన ప్రజా ప్రతినిధులు కారంటూ భారత ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్య ఎంతో అర్ధవంతమైనది. తెలంగాణ గవర్నర్‌పై ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ‘సాధ్యమైనంత త్వరగా’ అనేది రాజ్యాంగపరంగా చాలా ముఖ్యమైనదనీ, రాజ్యాంగబద్ధ పదవుల్లో వున్నవారు ఆ విషయాన్ని మరచిపోకూడదని పేర్కొన్న విషయం తెలిసిందే.

శాసనసభల ఎన్నికల్లో బిజెపియేతర పార్టీలకు మెజార్టీ వచ్చినా డబ్బు సంచులతో ఫిరాయింపులను ప్రోత్సహించి లేదా కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉసిగొలిపి బెదిరించడం, మరో అస్త్రంగా గవర్నర్లను ప్రయోగించి దొడ్డిదారిన తమ పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం కాషాయ పాలనలో సర్వసాధారణమైపోతోంది. ప్రతిపక్ష పాలిత రాష్ట్ర ప్రభుత్వాలకు గవర్నర్ల ద్వారా అడ్డంకులు కల్పించి, పాలన సాగనీయకుండా చేయడం మరో దుర్నీతి. రాజ్యాంగబద్దంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలు అక్కడి ప్రజలకందించాల్సిన అభివృద్ధి, సంక్షేమ చర్యలను అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే! రాజ్‌భవన్ ద్వారా రాజకీయాలు నడిపే విధానాలను బిజెపి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా విడనాడాలి. బరితెగించి వ్యవహరిస్తున్న కేరళ, తమిళనాడు, పంజాబ్, తెలంగాణ తదితర రాష్ట్రాల గవర్నర్లకు ముకుతాడు వెయ్యాలి. వారు చేసిన తప్పులను సరిదిద్దడం ఎంతో అవసరం. అలాగాకుండా ఏదో కంటి తుడుపు చర్యగానో లేక సుప్రీం ఆదేశాల నేపథ్యంలోనో ఈ బిల్లును మాత్రమే ఆమోదించి మిగతావాటిని తొక్కిపడితే ప్రజాస్వామ్య ప్రియులైన భారత ప్రజలు సహించబోరు కనుక అన్ని బిల్లులనూ త్వరగా ఆమోదించాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# మున్సిపల్ ఆయాలకు వేతనాలు చెల్లించాలని ధర్నా

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ ఓవర్:** రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం కంటింజెంట్ వర్కర్లు (ఆయాలకు) వేతనాలు వెంటనే చెల్లించాలని. సోమవారం రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ని కలిసి వినతి పత్రం అందించారు. ఇతరుల సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ,జిల్లా కమిటీ సభ్యులు బి.పవన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం కంటిన్జెంట్ వర్కర్లు (ఆయాలకు) 2023 ఏప్రిల్ నుండి నేటివరకు 10 నెలలు వేతనాలు పెండింగ్లో ఉన్నాయని, ఏడాది పాటు వేతనం లేకుండా ఆయాల కుటుంబాలు అలా జవాను సాగించాలని ప్రశ్నించారు.విద్యాశాఖ, మున్సిపల్



శాఖ సమన్వయ లోపంతో, వేతనలు చెల్లించకుండా అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 6న మున్సిపల్ ఆయాల వేతనాలు మున్సిపాలిటీ నుంచే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చినా నేటి వరకు మున్సిపల్ కార్యాలయం నుంచి స్కూల్ హెచ్.ఎం లకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, దీంతో ఫిబ్రవరి నెల వేతనం సైతం బిల్లు చేసేందుకు స్కూల్ ప్రధానోపాధ్యాయులు తిరస్కరిస్తున్నారని అన్నారు. 30 ఏళ్ల పైబడి చేస్తున్న 4000 మాత్రమే వేతనం ఇస్తున్నారని , పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు స్కూల్లో పనిచేస్తున్న పార్ట్ టైం కంటింజెంట్ వర్కర్ అనే పేరుతో డెజిగ్నేషన్ ఉందని, దానిని ఫుల్ టైం వర్కర్ గా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్స్ పేపర్స్ యూనియన్ అధ్యక్షులు వై ఝాన్సీ, నాయకులు శాంతి, సత్యవతి, ప్రభావతి, మరియు స్కూలు ఆయాలు పాల్గొన్నారు.

### నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి సంక్షేమమే

# మన విజయానికి నాంది : జక్కంపూడి

**- అటకెక్కిన డొక్కాసీతమ్మ అన్న వితరణ.**

**- - సమిష్టిగా పని చేస్తే 45వేలు మెజారిటీ.**

**- కోరుకొండ మార్చి 4 విశ్వంవాయిస్** రాజానగరం నియోజకవర్గంలో గత నాలుగున్నర ఏళ్లుగా చేసిన అభివృద్ధి సంక్షేమమే వచ్చే సార్వత్రిక ఎన్నికలు మనకు విజయం చేకూరుస్తుందని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. సోమవారం కోరుకొండలో రాజా స్వగృహంలో వైఎస్ఆర్సిపి గృహ సారథులు,బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఓటు ఎంతో కీలకమని అందరికి సమిష్టి కృషితో రాజానగరం నియోజకవర్గంలో వైసిపి జెండాను ఎగరవేద్దామ న్నారు. 217 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి గోదావరి త్రాగునీరు అందించే బృహత్తర కార్యక్రమా నికి శ్రీకారం చుట్టామని,104 కోట్ల రూపాయలతో సీతానగరం నాలుగు లైన్ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని, 91 కోట్ల రూపాయలతో సీతానగరం మరియు కోరుకొండ మండలానికి సంబంధించిన రైతులకు పంట పొలాల ముంపు సమస్య పరిష్కరించడం కోసం తోరిగడ్డ రివర్స్ పంపింగ్ స్కీం నిర్మాణం చేపడుతున్నామన్నారు.సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో 8 కోట్ల రూపాయలతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణం, బొబ్బిలంక గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించడానికి అన్ని చర్యలుచేపడుతున్నామన్నారు. మనప్రభుత్వంలో నియోజకవర్గంలో సుమారు 20వేల 182 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు లక్ష 80 వేల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం సమకూర్చడం జరిగిందన్నారు.నియోజవర్గంలో రైతులకు నాణ్యమైన విద్యుత్తు పగటిపూట అందించాలన లక్ష్యంతో అనేక సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు.రెండో పంటకు సాగునీరు అందించ డంతో ప్రతి రైతన్నకు అదనంగా ఎకరానికి 50వేల రూపాయలు లబ్ధి చేకూరిందన్నారు.విత్తనం కొనుగోలు నుండి పంట విక్రాయాలకు వరకు రైతులకు ప్రతి అడుగులో ఈ ప్రభుత్వం తోడుగా నిలబడిందన్నారు. వైయస్సార్సీపి పార్టీ మీద ఎంపిటిసిగా ఎన్నికై ఎంపీటీసీ పదవికి రాజీనామా చేయక, ప్రజలలో తిరుగుతున్నారని దమ్ముంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీద నెగ్గిన ఎంపీటీసీ పదవికి రాజీనామా చేసి ప్రజల్లోకి రావాలన్నారు. జనసేన పార్టీ ఇన్చార్జ్ మెహర్బాబి కోసం నిర్వహించినడొక్కా సీతమ్మ నిత్య అన్నదాన వితరణ అట ఎక్కించడం సిగ్గుచేటు అన్నారు.అక్షయ అమృతం పేరుతో మూడు మండలాలలో ప్రతి రోజు ప్రతి మండలంలో సుమారు రోజుకు 500 మంది పేదవారికి ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో



ఏర్పాటు చేయడం జరిగిందని నేటికీ నిర్విరామంగా అమలు చేస్తున్నామన్నారు.రాజానగరం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సమర్థ వంతమైన నాయకులు ఉన్నారని,ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ 45 వేల మెజారిటీయే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు.ప్రజల ఆశీర్వాదంతో మరలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవలసిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్రి నాగేశ్వరరావు, అడపా కనకరాజు, గణేషుల పోసియ్య, కడియాల పాపారావు, బొరుసు బద్రి, బొండాడ చందు పసుపులేటి బుల్లియ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బందికి ఇచ్చే తపాలా బ్యాలెట్లు దుర్వినియోగం కాకుండా చూడాలి

## ఎన్నికల సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా



**అమలాపురం విశ్వం వాయిస్ కలెక్టరేట్ న్యూస్** : భారత ఎన్నికల సంఘం నిబంధనలను పక్కాగా ఆచరిస్తూఎన్నికల సిబ్బందికి ఇచ్చే తపాలా బ్యాలెట్లు దుర్వినియోగం కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఎన్నిక ల సిబ్బందిని ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు త్వరలో నిర్వహించనున్న పార్లమెంట్ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలలో తపాలా బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై ఎన్నికల సిబ్బందికి అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. తపాలా బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకునే వారు. ఫారం-13ఏ: ఓటరు ధ్రువీకరణ పత్రం పూర్తిగా వివరాలతో నింపి సంతకం చేసి గెజిటెడ్ అధికారి ధ్రువీకరణ చేయించి డిక్లరేషన్ ఇవ్వాలని సూచించారు.ఫారం 13బీ కవరు లోపలి తపాలా బ్యాలెట్ను మాత్రమే పెట్టాలని బ్యాలెట్ పేపర్ పై, టిక్కు లేదా క్రాస్ మార్కు ఓటింగ్ మాత్రమే చేయాలని బ్యాలెట్ పేపర్ వెనుక భాగంలో ఆర్ఓ సంతకం స్టాంప్ తో సహా ఉండాలని ఆ యొక్క కవర్ పై బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్లు తప్పని సరిగా నమోదు చేయాల న్నారు. పారం 13సీ- కవరు బీలో 13 బి తపాలా బ్యాలెట్ 13 ఏ డిక్లరేషన్ విడివిడిగా కవర్లో పెట్టి సీల్ చేయా లన్నారు. కవర్ పై సంతకం చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఉద్యోగి డిక్లేరేషన్లో సంతకం లేకపోవడం డిక్లేరేషన్లో బ్యాలెట్ పేపర్ సీరియల్ నంబర్ రాయక పోవడం గెజిటెడ్ అధికారి ధ్రువీకరణ లేకపోవడం, ఓటేసిన తపాలా బ్యాలెట్ను 13బీ కవరులో పెట్టకపోవడం, సీలు వేయక పోవడం, తపాలా బ్యాలెట్, డిక్లరేషన్ కలిపి ఒకే కవరులో పెట్టడం. బ్యాలెట్లో ఓటర్ సంతకం చేయడం, ఓటు రహస్య తను కాపాడకపోవడం వల్ల ఆ యొక్క తపాలా బ్యాలెట్లు తిరస్కరించే అవకాశం ఉందన్నారు. తపాలాబ్యాలెట్లు దుర్వినియోగం కాకుండా తపాలా బ్యాలెట్లను సిబ్బంది విధులు నిర్వహించే ప్రాంతాల సమీపంలోని ప్రత్యేక కేంద్రాల్లో సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి తపాలా బ్యాలెట్లు ఇవ్వడం జరుగుతుంద ని ఎన్నికల సిబ్బందికి ఇచ్చే తపాలా బ్యాలెట్లు దుర్వినియోగం కాకుండా చూసేందుకు ఎన్నికల కమిషన్ సిఫార్సు మేరకు ప్రభుత్వం ఇటీవల నిబంధనల్ని మార్చిందన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బందికి ,సర్వీస్ ఓటర్లు అనగా ఆర్మీ జవాన్లు, దివ్యాంగులు , 85 సంవత్సరాలు వయసు పైబడిన వారు తపాలా బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అర్హులని ఆయన స్పష్టం చేశారు. తపాలా బ్యాలెట్ ఓటు హక్కును నిబంధన మేరకు సిబ్బందికి వర్తింపజేయాలని ఆయన సూచించారు ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగిన ఓటు హక్కును కోల్పోయే అవకా శం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు 12 ఏ ద్వారా తపాలా బ్యాలెట్కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తపాలా బ్యాలెట్ నిర్వహణ ప్రక్రియను పూర్తిగా వీడియో గ్రఫీ ద్వారా చిత్రీకరించా లన్నారు. పోలింగ్ ఏజెంట్ల సమక్షంలోనే తపాలా బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలు నిర్వ హించాలన్నారు. తపాలా బ్యాలెట్ ఓటింగ్ విధానంపై సిపిఓ ఎన్నికల సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన పెంపొందించారు ప్రయోగాత్మకంగా తపాలా బ్యాలెట్ ఓటు హక్కు వినియోగంపై రహస్య పోలింగ్ ప్రక్రియను సిబ్బందితో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, ఏడు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు కలెక్టరేట్ ఏవో సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ కోఆర్డినేషన్ అధికారి టి వైద్యనాథ్ శర్మ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా జాతీయ లైన్మెన్ దివాస్ కార్యక్రమం



**విశ్వం వాయిస్ న్యూస్ రామచంద్రపురం** జాతీయ లైన్మెన్ దివాస్ కార్యక్రమాన్ని ప్రసవిగ్నేశ్వర ఫంక్షన్ హాల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.విజయనంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.లైన్మెన్ దినోత్సవ ఆత్మీయ సమ్మేళనలో పాల్గొన్న డివిజనల్ లైన్మెన్ అందరికీ పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై విజయనంద్ మాట్లాడుతూ అందరికి ఒక రోజు ఉన్నట్లే ఈ సంవత్సరం నుంచి మార్చి 4వ తేదీన లైన్మెన్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు ప్రతి సంవత్సరం ఈదినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు.ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా 24 గంటలు పనిచేస్తున్న లైన్మెన్ పాత్ర ప్రాముఖ్యమైనదని అన్నారు. వినియోగదారులకు క్వాలిటీ కరెంటు సర్వీసు ఇవ్వాలని అన్నారు.లైన్మెన్లు అందరూ పనిలో ఒత్తిడిని తట్టుకుంటూ ప్రమాదాల బారిన పడకుండా ప్రశాంతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఇది ఇలా ఉండగా ఎలక్ట్రికల్ ఉన్నత అధికారులు లైన్మెన్ లు కరెంట్ స్థంబాలు మీద కంప్లైంట్ వస్తే చాలా ఇబంది కరంగా అస్సలు స్తంభం ఎలా ఎక్కలో అర్థం కాని పరిస్థితితో కేబుల్ వైర్లు వలన కరెంట్ స్థంబాలు చాలా ప్రమాదకరంగా వున్నాయి అనే విషయం [illegible] గమనించగలరు.ఎలాగైనా సరే కస్టమర్ కి కరెంట్ ఇవ్వాలని మనం చేసే ఉద్యోగానికి న్యాయం చెయ్యాలి అలాగే ఎన్ని ఇబందులు వున్న ఆది రాత్రి అయినా,మండుటెండలో అయినా ప్రాణాలు పణంగా పెట్టి అనునిత్యం పని చేస్తూ,కనీసం వాళ్ళు ఇబంధులు ఉన్నత అధికారులు దృష్టికి ఇస్తే ఎలాంటి ఇబంధులు వస్తాయో అని ఎంత కష్టం అయినా సరే కస్టమర్స్ కరెంట్ ఇబంది లేకుండా పని చేస్తున్న లైన్మెన్ లకు భద్రత కలిపించేలా కేబుల్ వైర్లు వున్న స్థంబాలకి ఆధనంగా ఒకే కేషారం బిగించి దానికి కేబుల్ వైర్లు కట్టుకునే విధంగా ఎలక్ట్రికల్ ఉన్నత అధికారులు ద్రుష్టి పెట్టి జరగబోయే ప్రమాదలను నివారించే విధంగా మరియు లైన్మెన్ ప్రాణాలకు భద్రత కల్పించి వాళ్ళ కుటుంబాలని భరోసా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఒక సాధారణ భారతీయ పౌరుడుగా మన అందరిమీద వున్నది అనే విషయం గమనించగలరు.



విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం 05 మార్చి 2024

04

www.viswamvoice.com

# సమాజ అభివృద్ధికి ఓటే పెట్టుబడి

## జ్యోతుల శ్రీనివాసు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

సమాజ అభివృద్ధికి సక్రమ ఓటే సరైన పెట్టుబడి అని, భారతదేశ ఓటర్లంతా జాగ్రత్తతో సక్రమ మార్గంలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాల్సిన కర్తవ్యం మనందరిపైన ఉందని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు పేర్కొన్నారు. సాయిప్రియ సేవా సమితి సేవా సమితి తరపున కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని ఓటరు జాగృతి కరపత్రాల పంపిణీ కార్యక్రమానికి శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా గొల్లప్రోలు నగర పంచాయతీ గాంధీనగరం మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సాయిప్రియ సేవా సంస్థ తరపున స్వచ్ఛ గొల్లప్రోలు సభ్యులు సోమవారం మధ్యాహ్నం 11.30 గంటలకు కరపత్రాల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశమైన మన భారతదేశంలో స్వేచ్ఛాయుత వాతావరణంతో సక్రమ మార్గంలో ప్రతీ పౌరులూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్ వివరించారు. ఓట్ల ప్రక్రియపై మంచి ఉద్దేశం, ఆదర్శవంతమైన సదభిప్రాయం, సద్భావనలను ఉపదేశించే, ఓటు విధానం నమ్మకం, గౌరవం, ఓటును అమ్ముకునేందుకు తావు లేకుండా ఒక మంచి ప్రేరణనిచ్చే ఈ కరపత్రాలను ఓటర్లకు ఓ సదాశయంతో నిస్వార్థంతో అందజేస్తున్నా మన్నారు. తమ సాయిప్రియ సేవాసమితి తరపున పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ఓటర్లను జాగృతం చేయాలనే ఓ సత్సంకల్పంతోనే మంచి ఉద్దేశంతో ఓటర్ల జాగృతి కరపత్రాలను ఉదారంగా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగా ఈ రోజు గొల్లప్రోలు నగర పంచాయతీలో మొట్ట మొదటిగా ఈ రోజు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గంలో 25,000 కరపత్రాలను పంపిణీ చేస్తామని జ్యోతుల శ్రీనివాసు తమ సంకల్పాన్ని వెల్లడించారు. 2024 ఏప్రిల్లో జరగబోయే పార్లమెంటు, అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో ఓటర్లందరూ జాగృతితో తమ ఓటు హక్కును సక్రమ మార్గంలో సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. నియోజకవర్గంలో 3 మండలాల పరిధిలో 1 మున్సిపాలిటీ,1 నగర పంచాయతి పరిధిలో 25,000 కాపీలను పంపిణీ చేయుటకు తగు ప్రణాళికను రచించామని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు వెల్లడించారు. ఈ సందర్భంగా స్వచ్ఛగొల్లప్రోలు సభ్యులు కొసిరెడ్డి పరమేశ్వరరావుటరాజాఊ మాట్లాడుతూ... సాయిప్రియ సేవా సమితి ఓటర్లను జాగృత పర్చడం చాలా మంచి కార్యక్రమమంటూ సంస్థ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొశిరెడ్డి రాజా, కొమ్ము సత్యనారయణ, చొడపునీడి పులపరాజు, కొశిరెడ్డి త్రిమూర్తులు, చేదులూరి సత్యనారయణ, కంకటాల శ్రీనివాస్ రావు, జ్యోతుల శివ, రాపర్తి వీర్రాజు, మర్రి సత్తిబాబు, సఖినాల లచ్చబాబు, సాయిప్రియ సేవాసమితి కార్యదర్శి మేకల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# యానిమీటర్లకు ఇచ్చిన హామీమేరకు ఉత్తర్వులు విడుదలచేయాలి

## 3 ఏళ్ల కాలపరిమితి రద్దుచేసేవరకు పోరాడతామని ప్రతిన

**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

జనవరి 30,31 తేదీలలో జరిగిన 36 గంటల దీక్షల సందర్భంగా సెర్ఫ్ సీఈవో పరిష్కరిస్తానని చెప్పిన హామీల మేరకు జీవోలు విడుదల చేయాలని కోరుతూ కాకినాడ కలెక్టరేట్ వద్ద వెలుగు యానిమేటర్ల ఉద్యోగుల సంఘం సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వినతి పత్రం కలెక్టర్ కృతిక శుక్లా కి అందించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి. బేబిరాణి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, వివోఏ సంఘం జిల్లా కార్యదర్శి పోలీసెట్టి మేరీ మాట్లాడుతూ, సెర్ఫ్ సీఈఓ ఒక ఐఏఎస్ అధికారి ఇచ్చిన హామీలకే దిక్కుతోచని పరిస్థితుల్లో రాష్ట్ర పరిపాలన సాగుతుందని, ఉద్యోగ సమయంలో అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం ద్వారా ఐఏఎస్ అధికారులు తమ రాజకీయ భవిష్యత్తుని గ్యారెంటీ చేసుకుంటున్నారని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యానికి మాయని మచ్చలా మిగులుతుందన్నారు. జనవరి 30, 31 తేదీలలో యానిమేటర్ల సమస్యలు పరిష్కరించాలని 36 గంటల దీక్షల సందర్భంగా అప్పటి సెర్ఫ్ సీఈవో ఎండి.ఇంతియాజ్ డిమాండ్లను అంగీకరించి జీవోలు విడుదల చేస్తానని చెప్పి నెలరోజులు గడుస్తున్నా నేటికి ఒక్క ఆదేశం కూడా ఇవ్వలేదని, ఇప్పుడు ఉద్యోగానికి రాజీనామా చేసి అధికారపార్టీ తరుపున పోటీకి సిద్ధమయ్యి ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని విమర్శించారు. యనిమేటర్ల చేత ఉద్యోగ సంబంధిత పనులు గ్రూపులు, వాటి నిర్వహణ చేయించడం మానేసి కోళ్ల అమ్మకం, పాల సేకరణ, పండ్లు, కాయగూరలు అమ్మకం వంటి సంబంధంలేని పనులు చేయిస్తూ ఇబ్బందులపాలు చేస్తున్నారని, ఇచ్చే వేతనం కూడా పూర్తిగా ఇవ్వకుండా కొంత ప్రభుత్వం, మరికొంత సహకాయ సంఘాలు చెల్లించేలా మెలికపెట్టి సగం వేతనాలు మాత్రమే చెల్లిస్తున్నారని, రాజకీయ నాయకుల అవినీతికి యానిమేటర్లను బలిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ఇచ్చిన హామీలకు ప్రభుత్వమే ఆదేశాలు ఇవ్వాలని, 3 ఏళ్ళ కాలపరిమితి జీవో తక్షణం రద్దుచేయాలని, అక్రమంగా తొలహించిన వివోఏ లను తక్షణం విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉధృత పోరాటాలకు సిద్ధపడాలని వివోఏలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరప పద్మ, తాల్లారేవు ఈశ్వరి భాయి, రౌతులపూడి రాజు, సత్యవతి, పద్మ, దివిలి మేరీ, ఎం.రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించండి

## కార్పొరేషన్ కమిషనర్ జే. వెంకటరావు ఆదేశం

## నగరపాలక సంస్థలో డయల్ యువర్ కమిషనర్, స్పందన

**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 వరకు డయల్ యువర్ కమిషనర్ నిర్వహించారు. ఫోన్ ద్వారా ప్రజల నుంచి వచ్చిన వినతులను కమిషనర్ స్వీకరించారు. సుమారు 12 మంది వివిధ స్థానిక సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమం జరిగింది. కమిషనర్ వెంకటరావు, అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు ప్రజా ఫిర్యాదులు తీసుకున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 16 మంది తమ సమస్యలను వివరించారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అక్కడే ఉన్న అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి ఒక్క సమస్యకూ నాణ్యమైన పరిష్కారాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదులను ఎప్పటికప్పుడు వేగంగా పరిష్కరించడంతో పాటు అందుకు సంబంధించిన సమాచారాన్ని ఫిర్యాదుదారులకు కూడా తెలియజేస్తామన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయం వరకు రాలేని ప్రజలు స్థానికంగా ఉండే సచివాలయాల్లో కూడా తమ సమస్యలను తెలియజేయవచ్చునని కమిషనర్ సూచించారు. ఆ ధరఖాస్తులకు కూడా పూర్తి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఆర్థికపరమైన, న్యాయ సంబంధమైన అంశాలు మినహా మిగిలిన ప్రతి ఒక్క సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఈ పి. సత్యకుమారి,డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, డీసీపీ హరిదాస్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వి చరణ్, ఈఈ మాధవి, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఉద్యాన సహాయ సంచాలకులు టీవీ శిరిల్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.



# మత్స్యకారులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని వినతి

**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో పడిన చమురు గ్యాస్ మన ఆంధ్రప్రదేశ్ కే దక్కాలని గ్యాస్ వెలికితీత కారణంగా నష్టపోతున్న మత్స్యకారులకు నష్ట పరిహారం అందించాలని కోరుతూ కాకినాడ జగన్నాధపురంలోని ఎం.ఎస్.ఎన్ చార్టిస్ దగ్గర నుండి పెద్దఎత్తున మత్స్యకారులు, వై. ఎస్. అర్ నాయకులు, కార్యకర్తలతో బయల్దేరి బైక్ ర్యాలీగా వెళ్లి వాకలపూడిలో ఓ.ఎన్.జి.సి ఆఫీసులో ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు,మాజిమంత్రి, వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టి కాకినాడ జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు, లికాకినాడ సిటీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతావిశ్వనాధ్, ఎం.ఎల్.సి కర్రి పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## పలు గ్రామాల్లో పలువురిని పరామర్శించిన బత్తుల

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**

మండలంలోని పలు గ్రామాల్లో అస్వస్థతకు గురైన వారితో పాటు ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను జనసేన పార్టీ మహిళా సాధికార కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. సోమవారం కోరుకొండ మాజీ ఎంపిటిసి కటకం చలం ఇటీవల అస్వస్థకు గురికాగా ఆయనను పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రాఘవాపురంలో ఇటీవల మృతి చెందిన పంపన కన్నయమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కోటికేశవరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన పేకలపాటి నారాయుడు కుటుంబాన్ని పరామర్శించి, మృతులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు, వీర మహిళలు, మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రాజోలులో టీడీపీ జెండా ఎగుర వేసేందుకు అంతా సంసిద్ధం

- అమలాపురం పార్లమెంటు ఇన్చార్జ్ హరీష్ బాలయోగి పునరుద్ఘాటన

- రాజోలు మరియు మామిడికుదురు మండలాల్లో పార్టీ విస్తృత స్థాయి సమావేశం



**రాజోలు విశ్వం వాయిస్ న్యూస్**

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన ఉమ్మడి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ నాయకులంతా సంసిద్ధంగా ఉన్నారని టీడీపీ అమలాపురం పార్లమెంటు ఇన్చార్జ్ హరీష్ బాలయోగి పునరుద్ఘాటించారు. రాజోలులో టీడీపీ జెండా ఎగుర వేసి, ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి నాంది పలుకుతామని స్పష్టం చేశారు. రాజోలు మరియు మామిడికుదురు మండలాల్లో సోమవారం జరిగిన విస్తృత స్థాయి సమావేశాల్లో ఆయన పాల్గొని, మాట్లాడారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని తరిమి కొట్టడానికి ప్రజలంతా సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రజా వ్యతిరేకతను కార్యకర్తలంతా సద్వినియోగం చేసుకోవాలని, 6 గ్యారంటీల మేనిఫెస్టోపై మరింత అవగాహన కల్పించాలని సూచించారు. రాజోలులో టీడీపీ జెండా ఎగుర వేసేందుకు ఇదే సరైన సమయమని హితవు పలికారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న టీడీపీ శ్రేణులంతా ఒకింత భావోద్వేగం గురయ్యారు. అధిష్టానం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, ఉమ్మడి అభ్యర్థిని గెలిపించి తీరుతామని ప్రతిజ్ఞ చేశారు.



# సెయింట్ పాట్రిక్స్ అకాడమీ వార్షిక దినోత్సవం కళాసంగమం ఘనంగా నిర్వహణ

**కొత్త పేట, రావులపాలెం మార్చి 4.విశ్వం వాయిస్ న్యూస్**

సెయింట్ పాట్రిక్స్ అకాడమీ వార్షిక దినోత్సవం కళా సంగమం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్, సోలమన్ రాజా రాజన్, వైస్ ప్రిన్సిపల్ బ్రదర్. ఫెలిక్స్ అరుణ్, స్పోర్ట్స్ సెక్రటరీ బ్రదర్. ఫెలిక్స్ కుమార్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ వెలమల నరేష్, రెండవ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, అమలాపురం, విద్యార్థుల విద్య కోసం సరైన పాఠశాలను ఎంచుకున్నందుకు తల్లిదండ్రులను ఆయన అభినందించారు.పాఠశాల సమతుల్య పాఠ్యాంశాలను మరియు పోటీ ప్రపంచంలో విద్యార్థులను తయారు చేయడంపై దృష్టి సారించడం అభినందనీయమన్నారు. ఈ వార్షికోత్సవంలో పాఠ్యేతర కార్యక్రమాలలో పాల్గొని పాఠశాలకు కీర్తిని తెచ్చిన విద్యార్థులను,100% హాజరు, స్వీయ మూల్యాంకనం, జాతీయ ఒలింపియాడ్ పరీక్షలకు ఎంపికైన వారిని అకడమిక్ పనితీరు మరియు వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నందుకు అవార్డులు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సంఘం, తల్లిదండ్రులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొనడంతో ఈ కార్యక్రమం విజయవంతచేశారు.

# నేటి నుండి నైట్ శానిటేషన్ ప్రారంభం

**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్ .**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,అమలాపురం పురపాలక సంఘ పరిధిలో వాణిజ్య సముదాయాల ముఖ్య కూడలి నందు నైట్ శానిటేషన్ కార్యక్రమాన్ని అమలాపురం మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీమతి రెడ్డి సత్య నాగేంద్ర మణి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యస్ మనోహర్, కౌన్సిలర్ దొంగా నాగ సుధా రాణి చిన్నా, ఏ ఈ వెంకటేష్ మరియు మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# జనసేనపార్టీ లో చేరిన శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు

## ... రూరల్ లో రోజురోజుకీ మునిగిపోతున్న వైసిపి నావ

**కాకినాడ రూరల్ :విశ్వం వాయిస్ న్యూస్**

వైసీపీ జిల్లా వాణిజ్య విభాగ సెక్రటరీ, కాకినాడ రూరల్ నియోజకవర్గం శెట్టిబలిజ సంఘ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ వాసంశెట్టి త్రిమూర్తులు వారి ముఖ్య అనుచరులతో తూరంగి గ్రామ జనసేన నాయకుల ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి జనసేన – టీడీపీ పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి, జనసేన పార్టీ పి ఏ సి సభ్యులు పంతం నానాజీ సమక్షంలో జనసేన పార్టీ లో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు వేసి జనసేన పార్టీలోకి నానాజీ సాధారంగా ఆహ్వానం పలికారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసైనికులు, టిడిపి నాయకులు వీర మహిళలు యువత మరియు తదితరులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు



# సమ్మెకు సిద్ధమవుతున్న జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్...

**కాంట్రాక్టర్ ని పిలిపిస్తామని హామీ ఇచ్చిన సూపరింటెండెంట్ డా. విఠల్...**

**30 వ రోజు కొనసాగిన ఆందోళన..**

**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

గత నెల రోజులుగా ఆందోళన చేస్తున్న కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి శానిటేషన్ వర్కర్స్ సమ్మె కు సిద్ధమవుతున్నట్లు సోమవారం ఉదయం సూపరింటెండెంట్ డా. విఠల్ కు మరోసారి విన్నవించారు. ఈ నేపథ్యంలో సిఎస్ఆర్ఎంఒ, ఎడి లను పిలిపించి కాంట్రాక్టర్ ని రప్పించి మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సూపరింటెండెంట్ వారి ఆదేశాలకు కూడా కాంట్రాక్టు సంస్థ దిగి రాకపోతే సమ్మె కు దిగాలని కార్మికులు నిర్ణయించారు. ముందుగా ఆసుపత్రి మాతా శిశు విభాగం వద్ద నుండి ఓపి విభాగం వరకు నినాదాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, యూనియన్ అధ్యక్షుడు సిహెచ్. విజయ్ కుమార్ లు మాట్లాడుతూ గత 30 రోజులుగా విధులకు ఆటంకం లేకుండా ఆందోళన కొనసాగిస్తున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. సూపరింటెండెంట్ వారి స్పందన పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. సమ్మె జరిగితే బాధ్యత కాంట్రాక్టు సంస్థదే అని తేల్చి చెప్పారు. అసంపూర్తిగా మిగిలిన చర్చలను పూర్తి చేసి కార్మికుల డిమాండ్స్ పరిష్కారం చేయాల్సిన బాధ్యత కాంట్రాక్టు సంస్థ వారిదేనన్నారు. మంగళవారం ఉదయం కార్మికుల జనరల్ బాడీ లో తదుపరి కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలక వెంకట రమణ తో పాటు యూనియన్ నాయకులు జె. శేషు, ఆర్. రమేష్, ఎస్. వాసు, బి. మంగతాయారు, కృష్ణవేణి, తలుపుతమ్మ, చంద్రకళ, కుమారి, అరుణ, రవి, శ్రీకాంత్, వసంత్, కోటి, కామేశ్వరి, భాగ్యవతి, శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు

# పోలీసు స్పందనకు 70 అర్జీలు




**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్.పి. ఎస్ సతీష్ కుమార్ సోమవారం కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయం నందు "స్పందన" కార్యక్రమం నిర్వహించారు.స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్.పి. ప్రత్యక్షంగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యలను విని, సమస్యలను సత్వరం పరిష్కరించవలసినదిగా సంబంధిత పోలీస్ అధికారులకు తగు ఆదేశాలను జారీ చేసారు. స్పందన" కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదుదారులకు ఉచిత భోజన సదుపాయంను కాకినాడ రామారావుపేటకు చెందిన చార్టర్డ్ అకౌంటెంట్ డిపిఆర్ స్వామి, అక్షయ పాత్ర ఫౌండేషన్ ద్వారా కల్పించినారు. "స్పందన" కార్యక్రమానికి మొత్తం 70 ఫిర్యాదులు రాగా (మహిళలు-44 %ం% పురుషులు-26 ), వాటిలో సివిల్ వివాదాలకు సంబంధించి-23, కుటుంబ తగాదాలు-19 మరియు ఇతర సమస్యలకు సంబంధించిన 28 ఫిర్యాదులు అందినవి సదరు ఫిర్యాదులపై సమగ్ర విశ్లేషణ చేసి, సంబంధిత సర్కిల్ మరియు స్టేషన్ అధికారులు సత్వరం విచారణ పూర్తి చేసి, పరిష్కారం చేయాలని, తగు సూచనలు మరియు ఆదేశాలు జారీ చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పితో పాటు అడిషనల్ ఎస్.పి.(అడ్మిన్) ఎం.జె.వి. భాస్కరరావు , మరియు డి.టి.ఆర్.బి ఇన్స్పెక్టర్, ఎస్.ఐ. లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.లి

## ఎన్.ఎస్.ఎస్ లో భాగంగా శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల ఆధ్వర్యం లో పల్స్ పోలియో కార్యక్రమం..



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

స్థానిక శ్రీ వేంకటేశ్వరా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్.లో బాగంగా రెడ్డిపల్లి,అమలాపురం లో పలు ప్రాంతాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.మనోహర్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.నరసింహారావు, సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్,ఎన్.ఎస్.ఎస్. యూనిట్ సభ్యులు యాలంగి వరప్రసాద్,జాన్ పాల్, శ్రీనివాస్, సంసౌన్,వెంకటేశ్,సూరిబాబు,ఎండి కె.శ్రావణ్ దిలీప్,డా. కె. హేమవిజిత,విజయలక్ష్మి,భార్గవి, వీరవేణి తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి విద్యుత్ ఉద్యోగులకు లైన్మెన్ దివాస్

**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వారి మార్గదర్శకాలు ప్రకారం మార్చి నాలుగో తేదీన లైన్మెన్ దివస్ ను కాకినాడ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ %+%.ప్రసాద్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ ను అందజేయడం లో క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది సేవలను,నిబద్ధతను అధికారులు కొనియాడారు. అదే విధంగా సిబ్బంది పాటించాల్సిన భద్రతా చర్యల గురించి కూడా తెలియజేశారు. లైన్మెన్ దివస్ ను పురస్కరించుకుని ఉత్తమ సేవలందించిన ఆరుగురు సిబ్బందిని సత్కరించడం జరిగింది. ఈ సమావేశంలో టౌన్ 1,2 మరియు రూరల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, అసిస్టెంట్ ఇంజినీర్లు , కాకినాడ డివిజన్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ గుర్తింపు పొందిన కొత్తపేట మండల వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులను అభినందించిన ప్రభుత్వ అధికారులు












**కొత్త పేట మార్చి 4. విశ్వం వాయిస్ న్యూస్**

ప్రభుత్వ గుర్తింపు పొందిన కొత్తపేట మండల వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులందరూ కలిసి కొత్తపేట ఆర్డీఓ జి వి వి సత్యనారాయణ,డిఎస్పీ కె వి రమణ, తహసీల్దార్ జి. ఎలీషా,ఎంపీడీవో కె.వాణి,ఎస్సై ఎమ్ అశోక్ లను మర్యాదపూర్వకంగా కలిసి అసోసియేషన్ కు సంబంధించిన లిస్టును అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి సమాజ అభివృద్ధికి పాటుపడే జర్నలిస్టుల సేవ మరువలేనిదని ఆర్డీఓ జీవివి సత్యనారాయణ, డి.ఎస్.పి కెవి రమణలు అన్నారు. ఇటీవల నూతనంగా ఏర్పడిన కొత్తపేట మండలం వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు ఆర్డీఓ జీవివి సత్య నారాయణ, డిఎస్పీ కె.వి. విరమణ, తహసిల్దార్ జి.ఎలీషా, ఎంపీడీవో కె. వాణి, ఎస్సై ఎం. అశోక్ లను సోమ వారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ యూనియన్ సభ్యులకు సంబంధించిన పేర్ల జాబితాను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట జర్నలిస్ట్ వర్కింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, కే బి వి సత్య నారాయణ, అధ్య క్షులు, నెల్లి గోపీనాథ్, సెక్రటరీ, నామాల వెంకటేశ్వర రావు (శ్రీను) ట్రెజరర్ బొక్క తమ్మి రాజు, రాయుడు జయదేవ్, కవల రాజు,నక్క రమేష్, రేలంగి అంజిబాబు, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా అష్టముఖి గండబేరుండ శ్రీ లక్ష్మీ నరసింహ సుదర్శనయాగం

## - ఆలయ అభివృద్ధికి ఆటంకాలు తొలగాలి

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయ అభివృద్ధికి ఆటంకాలన్నీ తొలగాలని లోక కళ్యాణార్థం ప్రజల సుభిక్షంగా ఉండాలన్న లక్ష్యంతో శాసనసభ్యులు జక్కంపూడి రాజా దంపతుల ఆధ్వర్యంలో అష్టముఖి గండబేరుండ శ్రీ లక్ష్మీ నరసింహ సుదర్శనయాగం నిర్వహిస్తున్నట్లు వైయస్సార్సీపి కేంద్రకమిటీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి తెలిపారు. సోమవారం కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో వేద పండితుల ఆధ్వర్యంలో అష్టముఖి గండభేరుండ శ్రీ లక్ష్మీనరసింహ సుదర్శన యాగానికి అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో విజయలక్ష్మి మాట్లాడుతూ లోకకళ్యాణార్థం, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయ అభివృద్ధికి ఎటువంటి ఆటంకాలు లేకుండా ఉండడం కోసం మూడు రోజులపాటు శ్రీలక్ష్మి నరసింహ సుదర్శన యాగం నిర్వహిస్తున్నామని ఈ యాగాన్ని యావన్మంది తిలకించి, స్వామి అమ్మవార్ల ఆశీస్సులతో పాటు తీర్థ ప్రసాదాలు స్వీకరించాలన్నారు. నరుడు,సింహం అవతారమే నరసింహావతారమని, నరసింహస్వామి ఎంత ఉగ్రరూపంలో ఉంటాడో అదే విధంగా భక్తులపై శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కరుణ కటాక్షం కూడా ఉన్నతమైన సత్ఫలితాన్ని ఇస్తాయనడంలో సందేహం లేదన్నారు. హెూమాలన్నింటిలను సుదర్శన హెూమం అత్యంత శక్తివంతమైనదని తద్వారా శత్రువుల పీడ, అశాంతి వైదొలగి సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు చేకూరు తాయన్నారు. సోమవారం అంకురార్పణతో పాటు మంగళ, బుధవారాలు ఉదయం 7 గంటల నుండి సాయంకాలం ఐదు గంటల వరకు కతువులు కొనసాగి తాయన్నారు. గురువారం మధ్యాహ్నానికి యాగం పరిసమాప్తి అవుతుందని యావన్మంది తిలకించి స్వామి ఆశీస్సులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గంధం నారాయణరావు,తదితరులు పాల్గొన్నారు.



# -ఘనంగా వైకాపా ఎంపీ అభ్యర్థి సునీల్ జన్మదిన వేడుకలు

## పలువురు రక్తదానం

**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

వైకాపా కాకినాడ పార్లమెంటు అభ్యర్థి చలమలశెట్టి సునీల్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా వెంకట్ నగర్ లో ఉన్న పార్టీ కార్యాలయం నుంచి వందలాది మంది అభిమానులు, అనుచరులతో ర్యాలీగా బయలుదేరి జేఎన్టీయు ఎదురుగా ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్ చేరుకున్నారు. సునీల్ జన్మదినం ఆయన అభిమానులు ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున అభిమానులు,అనుచరులు, పార్టీ నాయకులు సునీల్ కు పుష్పగుచ్ఛాలు, నిలువెత్తు పూలదండలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ అభయ్ బ్లడ్ సెంటర్, రోటరీ బ్లడ్ బ్యాంక్, శ్రీ యువసేన బ్లడ్ బ్యాంకులు ద్వారా సుమారు 200 మంది రక్త దానం చేశారు. అనంతరం సునీల్ కు కాకినాడ ఎంపీ వంగా గీత, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబులతో పాటు పలువురు నాయకులు హాజరై పుష్ప గుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సునీల్ మాట్లాడుతూ తన జన్మదినోత్సవానికి కాకినాడ పార్లమెంట్తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పలువురు అభిమానులు హాజరయ్యారని వాళ్ళందరికీ ధన్యవాదాలు తెలిపారు. అక్కడ అభిమానులకు భారీ ఎత్తున భోజన వసతి ఏర్పాట్లు చేశారు. ఆయన జన్మదినం సందర్భంగా వేదిక వద్ద కోలాటాలు, డప్పు వాయిద్యాలు, కొమ్ము నృత్యాలు వంటివి ఏర్పాటు చేసి అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచారు. పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెసు అభ్యర్థి దవులూరి దొరబాబు, కాకినాడ రూరల్ వైయస్సార్ కాంగ్రెసు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కురసాల సత్యనారాయణ, కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న విద్యాసాగర్, వివిధ కార్పొరేషన్ డైరక్టర్ లు , మాజీ కార్పోరేటర్లు, వివిధ సంఘాల నాయకులు చలమలశెట్టి సునీల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# నాటు సారాపై ఉక్కు పాదం ఎస్సై రఘునాధ రావు

## నాటు సారా బట్టీలపై దాడులు 100 లీటర్ల బెల్లం పూట ధ్వంసం, ఎస్సే రఘునాథరావు

**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజీవమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్ :** రాజువమ్మంగి మండల ఏజెన్సీ ప్రాంతమైన రాజవొమ్మంగి , వాతంగి గ్రామ పంచాయతి లోని ఓకుర్తి గ్రామ శివారు అటవీ ప్రాంతం లో, అక్రమముగా సారాయి బట్టి నిర్వహిస్తున్న%శీ%దున ఓకుర్తి గ్రామా నికి చెందిన కుదుముల యేసుబాబు అను వ్యక్తి ని జడ్డంగి ఎస్ఐ రఘునాథరావు అరెస్టు చేసి అతని వద్ద 100 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేసి, 05 లీటర్ల నాటు సారాయిని సీజ్ చేసి కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు,వీటి విలువ సుమారు %=ం%. 6500/- ఉంటుంది, ముద్దాయి ని రిమాండ్ నిమిత్తము అడ్డతీగల జే ఎఫ్ సి ఎం ఫోర్ కోర్ట్ కు, హాజరు పరిచామని 15 రోజులు రిమాండ్ విధించడం జరిగిందని ఎస్సే రఘునాథరావు మీడియాకి తెలిపారు, ఈ దాడులు కార్యక్రమంలో పాల్గొన్నారు,



# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గొల్లపల్లి



**విశ్వం వాయిస్ న్యూస్ యానం**

పలు గ్రామాల్లో ఆది ద్రావిడ సంక్షేమం శాఖ మరియు ఎమ్మెల్యే నిధులతో సుమారు 1,55,44,029,కోటి ఏబై ఐదు లక్షల నలబై నాలుగు వేల ఇరవై తొమ్మిది రూపాయలతో ఆయా గ్రామాల్లో రోడ్లు,డ్రెయిన్లు నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమం చేశారు బెజవాడ గార్డెన్ మొదటి వీది 17,09,000,మూడవ వీది 23,87,141, భీమ్ నగర్ 6,66,380,మెట్టకుర్ అది ఆంధ్ర పేట 1,54,390,వాసవి నగర్ 11,88,930,నవాజ్ గార్డెన్ 21,03,523,రాజరాజేశ్వరీ నగర్ 21,96,590,కమిడి అండ్ చెల్లి గార్డెన్ 16,41,186,త్యాగరాజ వీది 10,80,440,దోమ్మేటి పేట 4,12,735,దరియాలతిప్ప 20,03,714రూపాయలతో అభివృద్ధి పనులకి భూమి పూజ కార్యక్రమం చేసి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంఛార్జి ప్రాంతీయ పరిపాలనా అధికారి ఖండవల్లి రామక్రిష్ణ,ప్రజా పనుల శాఖ ఇఈ చంద్ర శేఖరన్, ఏ ఈ కాళ్ళ నాగరాజు, మరియు పురపాలక శాఖ ఏ ఈ కుమార్,పోలిశెట్టి ఆదినారాయణ మరియు నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీపనిని తనిఖీ చేసిన క్లస్టర్ అదనపు పథక సంచాలకులు మల్లికార్జునరావు



**పి గన్నవరం మండలం విశ్వం వాయిస్ న్యూస్**

యర్రంశెట్టివారిపాలెం గ్రామపంచాయితీలో జరుగుతున్న ఉపాధిహామీ పనిని తనిఖీ చేసి సిబ్బందికి పలుసూచనలు చేసిన పి.గన్నవరం క్లస్టర్ అదనపు పథక సంచాలకులు మల్లిఖార్జునరావు .ఆయనవెంట గ్రామసర్పంచ్ వై.వీరాస్వామినాయుడుత్రివేణీ రావులపాలెం ఏ.పీ.ఓ కవిత ,పి.గన్నవరం ఏ.పీ.ఓ. లక్ష్మీనారాయణ ,ప్లాంటేషన్ మేనేజర్ త్రినాథ్ ,టీ.ఏ.లు సాయి,ఉమావరలక్ష్మీ ఫీల్డ్ అసిస్టెంట్స్ పల్లపురాజు,పరంధామయ్య పాల్గొన్నారు.

# జాన్ వెస్లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కాట వరం గ్రామంలో40000మందికి పైగా ఉచిత వైద్య సేవలు అందించిన జాన్ వెస్లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్విరామంగా ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించ బడుచున్నవి. ఇందులో భాగంగా 05-03-2024 మంగళవారం ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ,సీతానగరం మండలం కాటవరం గ్రామంలో జాన్ వెస్లీ ఫౌండేషన్ వారు 154వ ఉచిత వైద్య శిబిరం నిర్వహింకూచున్నారు.ఈ ఉచిత మెడికల్ క్యాంపులో షుగర్,బి.పి చెకప్,హిమోగ్లోబిన్ పరీక్షలునిర్వహించబడునని మరియు తదితర సమస్యలకి డాక్టర్ సలహా మేరకు ఉచితంగా మందులు ఇవ్వబడుననిజాన్ వెస్లీ ఫౌండేషన్ అధినేత డా "జాన్ వెస్లీ తెలియజేసారు.




# విజయవంతమైన పల్స్ పోలియో కార్యక్రమం

**శంఖవరంలో 4,334 చిన్నార్లకు పల్స్ చుక్కలు పూర్తి**

**98.1 శాతం లక్ష్యం పూర్తి, 84 మందికి వేయాలి**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం వ్యాప్తంగా ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన 5 ఏళ్ళ లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలువేసే కార్యక్రమం విజయవంతం అయ్యింది. మండలంలోని శంఖవరం, పెదమల్లాపురం గ్రామాల్లో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు ఉండగా అందులో శంఖవరం ఆస్పత్రి పరిధిలోని 17 గ్రామాల పరిధిలో పల్స్ పోలియో చుక్కలు వేయడానికి అర్హులుగా గుర్తించిన 4,418 చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన 29 పల్స్ పోలియో కేంద్రాల్లో మొత్తం 4,334 మందికి పల్స్ పోలియో చుక్కల మందును వేసారు. దీంతో 100 % కి 98.1% లక్ష్యం పూర్తి అయ్యింది. ఇంకా 84 మంది చిన్నారులను పల్స్ పోలియో చుక్కల కేంద్రానికి హాజరు కాకపోవడంతో వారికి చుక్కల మందు పంపిణీ చేసే ప్రక్రియ బకాయి ఉంది. కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శంఖవరం ఆస్పత్రి ప్రధాన వైద్యులు ఆర్.వి.వి. సత్యనారాయణ, ద్వితీయ వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ రాజీవ్ కుమార్ నిర్వహణా సారథ్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆస్పత్రి, అంగన్వాడీ, సచివాలయాల వాలంటీర్లు మొత్తం 125 మంది ప్రభుత్వ సిబ్బంది భాగస్వామ్యమై వారి విధి నిర్వహణా సేవలను చక్కగా అందించారు. ఇక పెదమల్లాపురం ఆస్పత్రి పరిధి గ్రామాల పల్స్ పోలియో చుక్కల కేంద్రాల నిర్వహణా సమాచారం అందుబాటులో లేదు.

# వాక్యూమ్ సక్షన్ డి స్లడ్జింగ్ వెహికల్స్ ప్రారంభం



**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,అమలాపురం మున్సిపల్ కార్యాలయం నందు ఏ పి ఎస్ సి సి ఎఫ్ సి మరియు ఎన్ ఎస్ కె ఎఫ్ డీ సి వాక్యూమ్ సక్షన్ డీ స్లడ్జింగ్ వెహికల్స్ 3 వేల లీటర్ల కెపాసిటీ గల సఫాయి కరంచారీలకు మంజూరు చేసిన లబ్ధిదారులకు స్వచ్ఛత ఉద్యామి యోజన పథకం నందు డీ స్లడ్జింగ్ మిషన్ 3 యూనిట్లు అమలాపురం మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీమతి రెడ్డి సత్య నాగేంద్ర మణి సత్యనారాయణ పంపిణీ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ యస్ మనోహర్,కౌన్సిలర్ దొంగా నాగ సుధా రాణి చిన్నా, ఏ ఈ వెంకటేష్, యస్ సి కార్పొరేషన్ ఏ ఈ ఓ రాజు మరియు యస్ సి కార్పొరేషన్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాం- స్పందనకు -403 అర్జీలు



**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో అందిన సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా..జేసీ సీవీ ప్రవీణ్ ఆదిత్య, జెడ్పీ సీఈవో ఎ. శ్రీరామ చంద్రమూర్తి, డీఆర్వో డి.తిప్పేనాయక్, డీఆర్డీఏ కె.శ్రీరమణిబీ కాకినాడ డీఎల్డీవో పి.నారాయణ మూర్తిలతో కలిసి జిల్లాల నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి సావధానంగా వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను సత్వరం పరిష్కారించవలసిందిగా ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం-403 అర్జీలు వచ్చాయి.

ఈ సందర్భంగా కలెక్టర్ కృతికాశుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని సంబందిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం ఇవ్వాలన్నారు. అర్జీదారుల సమస్యలకు సంబంధించిన ఫోటోలను తప్పనిసరిగా పరిష్కార నివేదికలకు జతపరచాలని ఆమె తెలిపారు. రీ ఓపెన్ అయ్యే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వరుపుల రాజా మొదటి వర్ధంతి వేడుకలు




**ఏలేశ్వరం. ప్రత్తిపాడు.04. విశ్వం వాయిస్ న్యూస్...**

దివంగత నేత,స్వర్గీయ వరుపుల రాజా ప్రధమ వర్ధంతి సందర్భంగా వారి సతీమణి, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్యప్రభ రాజా ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడిలో రాజా ఘాట్ వద్ద కుటుంబ సభ్యులతో కలిసి రాజాకి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ప్రత్తిపాడులో రాజా అభిమానులు ఏర్పాటు చేసిన రాజా విగ్రహన్ని మాజీ మంత్రులు నిమ్మకాయల చినరాజప్ప, సుజయ్ కృష్ణ రంగారావు,నాయకులు సానా సతీష్,యనమల కృష్ణుడులతో కలిసి నియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా ఆవిష్కరించారు. అనంతరం మెగా వైద్య శిబిరాన్ని సత్య ప్రభ రాజా ప్రారంభించారు. 1000 మంది పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసారు. అలాగే పేదలకు వస్త్రాలు పంపిణీ చేససి 20 వేల మందికి అన్న దానం చేసారు. అనంతరం జరిగిన రాజా సంస్మరణ సభలో పలువురు రాజా సేవలు,రాజాతో వారికి ఉన్న అనుబంధం గుర్తు తెచ్చుకొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు నిమ్మకాయల చినరాజప్ప,సుజయ్ కృష్ణ రంగారావు,నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి,సానా సతీష్,యనమల కృష్ణుడు, తోట నవీన్,వరుపుల తమ్మయ్య బాబు,తుమ్మల బాబు, సుంకర పావని, వత్సవాయి సూర్యనారాయణ, మరియు పెద్ద సంఖ్య లో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# కాకినాడ పార్లమెంటుకు రూ. 1,00,000 కోట్ల ఆర్థిక వృద్ధి

## జఖన్ స్టార్ క్యాంపెయినర్లంతా మహిళలే గెలిపించండి... ఐదేళ్లూ అండగా ఉంటాం

## కాకినాడ వై.కా.పా. ఎంపీ అభ్యర్థి సునీల్ విజ్ఞప్తి





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడ పార్లమెంటు ప్రాంతంలో రూ. 1,00,000 కోట్లతో ఆర్థిక అభివృద్ధి జరిగి, ఆ మేరకు ప్రజలకు లబ్ది చేకూర్చేందుకు ప్రణాళిక రూపొందించానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ పార్లమెంటు అభ్యర్థి చలమలశెట్టి సునీల్ వెల్లడించారు. తాను జిల్లాలోని 400 గ్రామాలను దత్తత తీసుకుని ఒక్కో గ్రామానికి రూ. కోటి రూపాయలు చొప్పున కేటాయించి మొత్తం రూ. 400 కోట్ల సొంత సొమ్ములను వెచ్చించి వచ్చే ఐదేళ్లలో అభివృద్ధి చేస్తానన్నారు. అలాగే కాకినాడ తీర ప్రాంతంలో వివిధ, దేశీయ, విదేశాల ఆర్థిక సహకారం రూ. 40 నుంచి 50 కోట్లతో పారిశ్రామిక వాడను వచ్చే ఐదేళ్లలో తీర్చిదిద్ది, ఏటా 5,000 మందికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇచ్చే మొత్తం ప్రక్రియ 5 సంవత్సరాల్లో పూర్తి చేసే సరికి కాకినాడ పార్లమెంటులో రూ. 1,00,000 కోట్ల ఆర్థిక వృద్ధి జరిగి ఆ మేరకు ప్రజలకు లబ్ది చేకూరుతుందని తన ఆశా భావాన్ని సునీల్ వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నెల్లిపూడిలో ఆదివారం రాత్రి జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రత్తిపాడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావుతో కలసి పాల్గొన్నారు. అనంతరం సచివాలయం ఆరుబయట జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, శంఖవరం మండల పార్టీ అధ్యక్షులు నరాల శ్రీనివాసరావు సౌజన్యంతో నిర్వహించిన భారీ బహిరంగసభలో ముఖ్య అతిథిగా సునీల్ ప్రసంగించారు.

నాకు చిన్నప్పటి నుంచి కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ అంటే బాగా ఎమోషనల్ కనెక్షన్. అందుకే నేను విదేశాల్లో ఏ వ్యాపారంలో ఉన్నా వాటిని అన్నిటినీ పక్కనపెట్టి రాజకీయాల ద్వారా ప్రజా సేవ చేయాలని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని, ఈ ప్రాంతంలోని పేదరికాన్ని పూర్తిగా తొలగించాలని ఇక్కడకు వచ్చాను. ఇదే కాకినాడ పార్లమెంటు స్థానం నుంచి మూడు సార్లు ఓడిపోయినా, ముఖ్యమంత్రి జగన్ పిలచి, ఈ ప్రాంతానికి నీవైతేనే సరైనవాడవని చెప్పి, కాకినాడ ఎంపీగా పోటీ చేయమని ప్రత్యేక పరిస్థితుల్లో నన్ను ఇక్కడకు పంపించారు. ఇటువంటి పరిస్థితుల్లో వచ్చిన నేను ఇక్కడ పార్టీ గాని, పార్టీ శ్రేణులపై గాని రేపు జరగబోయే ఎన్నికలపై గాని క్షుణ్ణంగా అవగాహన ఉన్న వ్యక్తిగా నేను కూడా మన పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి మూడు ప్రధాన అంశాలతో కూడిన ఎన్నికల ప్రణాళిక (ఎలక్షన్ మేనిఫెస్టో)ను రూపొందించాను అంటూ దానిని పూర్తిగా వివరించారు. ఈ ఎన్నికల్లో మీ అందరి ఆశీర్వాదంతో భారీ ఆధిక్యంతో విజయం సాధించిన తర్వాత కాకినాడ పార్లమెంటు నియోజకవర్గాన్ని దేశంలోకెల్లా ఆదర్శంగా తీర్చిదిద్ది మేనిఫెస్టో హామీలు అన్నింటినీ నెరవేరుస్తానని నమ్మబలికారు. ఇవన్నీ తాను పూర్తిచేయ గలిగితే దేశంలో ఏ ఎంపీ కూడా తనలా అభివృద్ధి చేసినవారు డండరని చెప్పారు. ఈ అంశాలు అన్నింటినీ దృష్టిలో పెట్టుకొని వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రికిగానూ, ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా వరుపులను భారీ ఆధిక్యంతో గెలిపించాలని సునీల్ విజ్ఞప్తి చేశారు. వరుపుల సుబ్బారావు కూడా తన సందేశాన్ని ఇచ్చారు.

అనంతరం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ వరుపుల సుబ్బారావు సమక్షంలో మండలం సీతయమ్మపేటలో పార్టీలోకి చేరికల కార్యక్రమం జరిగింది. పేర్ల శ్రీను, పేర్ల చిట్టిబాబు, కుక్కా లోవరాజు,ఏఏఏ కొయ్యా శ్రీను, షేక్ బుజ్జి, షేక్ జాజిమ తోపాటు సుమారు 30 మంది వైఎస్ఆర్సీపీలో చేరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలకు, వరుపుల సుబ్బారావు నాయకత్వానికి ఆకర్షితులై తాము వైసీపీలో చేరినట్లు వారు తెలిపారు. వీరందరికి కండువాలను కప్పి పార్టీలోకి వరుపుల ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి యడ్ల సత్యనారాయణ, ప్రత్తిపాడు జెడ్పీటీసీ సభ్యురాలు బెహరా రాజేశ్వరి, శంఖవరం మండల పరిషత్తు కో ఆప్షన్ సభ్యులు గాబు కృష్ణ, వజ్రకూటం సర్పంచ్ సకురు గుర్రాజు, మండపం సర్పంచ్ కూనిశెట్టి మాణిక్యం, కొంతంగి సర్పంచ్ దూడల రామస్వామి, సీతయ్యమ్మపేట ఉప సర్పంచ్ తోట కృష్ణ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్దే లక్ష్యంగా 'జగనన్న పాల వెల్లువ'

## - పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ సూర్య ప్రకాష్



**కరప, విశ్వంవాయిస్ న్యూస్:**

సహకార డెయిరీ రంగాన్ని బలోపేతం చేసేందుకు జగనన్న పాలవెల్లువ ఎంతో దోహదపడుతుందని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సూర్య ప్రకాష్ అన్నారు. సోమవారం మండలపరిధిలోని ఆరట్లకట్ట గ్రామంలో పాడి రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో మహిళ పాడి రైతుల ప్రయోజనం కోసం చేపట్టిన సహకార డ్రెయిరీల అన్నింటకంటే అమూల్ కంపెనీ శాస్త్రీయ పద్ధతిలో పాలను సేకరించి, అందరికంటే అధికరేటు చెల్లించేందుకు ముందుకు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ కంపెనీకి అంగీకారం తెలిపిందన్నారు. వరసగా 10 రోజులపాటు అమూల్ పాలసేకరణ కేంద్రానికి పాలు పోస్తే 13వ రోజునే వారి బ్యాంక్ అకౌంట్లుకు సొమ్ము జమవుతుందని ఆయన అన్నారు. ఎలాంటి షఘ్యూరిటీలు లేకుండా మహిళ పాడి రైతులకు 7 శాతం వడ్డీతో రూ. 35 వేలు వరకు వాడుకోచ్చని, సకాలంలో తిరిగి చెల్లిస్తే మూడు శాతం వడ్డీ రిబేట్ వస్తుందన్నారు. అంటే పావలావడ్డీ పడుతుందన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలో 26 పాలసేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళా పాడిరైతులు స్వయంశక్తితో ఆర్థికాభివృద్ధి సాధించేందుకు అమలుచేస్తున్న జగనన్న పాలవెల్లువ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జేడీ సూర్య ప్రకాష్ పేర్కొన్నారు. ఎంపీడీఓ కె.అప్పారావు మాట్లాడుతూ రెండో విడతలో కరప మండలంలో 14 గ్రామాల్లో అమూల్ పాలసేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే నాలుగు గ్రామాల్లో పరికరాలు ఇన్ స్టాల్ చేయడం జరిగిందని, రెండుమూడు రోజుల్లో పూర్తిచేసి, పాలసేకరణ చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా అరట్లకట్ట, కొరుపల్లి గ్రామాల్లో అధికారులు పర్యటించి కేంద్రాలలో మిషనరీ అమరికను పరిశీలించి, సూచనలు చేశారు. పశుసంవర్ధకశాఖ ఏడీ డాక్టర్ ఎన్ జే సురేష్ బాబు, డాక్టర్ తిరుమలరావు, ఈఓపీఆర్డీ ఏ సత్యనారాయణ, గ్రామకార్యదర్శి వి. సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఆర్. ఆస్పత్రిలో నేత్ర, ఎముకల విభాగం ప్రారంభం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం సీతయ్యమ్మపేటలోని రూరల్ ఇండియా సెల్ఫ్ డెవలప్ మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్.ఆర్. ఆస్పత్రిలో నూతనంగా నేత్ర, ఎముకల విభాగాలను నెలకొల్పారు. ఇప్పటికే ఆస్పత్రిలో కొనసాగుతున్న వివిధ విభాగాలకు అదనంగా ఏర్పాటు చేసిన ఈ కొత్త విభాగాలను ట్రస్ట్ వ్యవస్థాపకులు సర్ బ్రూనో జెప్లో ఆయన సతీమణి మటీనా హెమర్లీ దంపతులు సంయుక్తంగా సోమవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభించారు. ఏ హంగూ ఆర్భాటం లేకుండా చాలా నిరాడంబరంగా జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆహూతులను ఉద్దేశించి ట్రస్ట్ వ్యవస్థాపక దంపతులు మాట్లాడారు. ఎంతో శ్రమించి, వ్యయ ప్రయాసలకోర్చి సీతయ్యమ్మపేట వంటి మారు మూల ప్రాంత ప్రజల ముంగిటకు నేత్ర, ఎముకల వైద్య విభాగాలను అందుబాటులోకి తేవడం సంతోషించదగిన విషయం అన్నారు. ఈ కృషికి కారణమైన ట్రస్ట్ పాలకవర్గం సభ్యులను అభినందించారు. ట్రస్ట్ ఛైర్మన్ నికోడమస్ స్లెస్సర్ బాబు మాట్లాడుతూ.... ఈ ప్రాంత ప్రజలకు నేత్ర, ఎముకల వైద్య విభాగాలు స్థానికంగా అందుబాటులో లేక ఎన్నో ఏళ్ళుగా ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఈ ప్రజల ఇబ్బందులను నాడే గమనించిన తమ సంస్థకు ఈ విభాగాలు ఏర్పాటు చేయడం అనేది నిన్నటి వరకూ ఎన్నో ఏళ్ల కలగా ఉందన్నారు. ఐతే ఈ కల (లక్ష్యం) నేటితో నెరవేరడం సంతోషాన్ని, మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఈ విభాగాల్లో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలకు బదులు మరింత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అప్డేటెడ్ పరికరాలను ఈ ఏటి చివరికల్లా సమకూర్చడం తమ తాజా సంకల్పమని వెల్లడించారు. తమ ఆర్.ఆర్. ఆస్పత్రిలో ఈ నూతన నేత్ర, ఎముకల విభాగాల నుంచి ఈ పరిసర ప్రాంత ప్రజలకు నేటి నుంచే తక్కువ రుసుములకే నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామని సంస్థ ఛైర్మన్ నికోడమస్ స్లెస్సర్ బాబు సేవా భావంతో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మరో అతిథిగా వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ రాజీవ్ కుమార్, సంస్థ సమన్వయకర్త ఆర్.ప్రవీణ్ దాస్, మేనేజర్ కేశవదాస్, సిబ్బంది ప్రసాద్, కసిరెడ్డి తాతారావు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అతి తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తానంటున్న యూనియన్ బ్యాంక్



**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి మెగా క్రెడిట్ ఔట్రీచ్ కార్యక్రమం కొంకాపల్లి బ్రాంచ్ లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రీజనల్ హెడ్ కాకి సాయి మనోహర్ మాట్లాడుతూ "యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అతి తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తుందని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు". ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, కార్ డీలర్స్ , సీ ఎఫ్ ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోనసీమ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా విత్తనాల ప్రభాకర్




**పి.గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గంలో బీసీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బీసీ సంక్షేమ అధ్యక్షుడిగా విత్తనాల ప్రభాకర్ కు కండువా కప్పి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ బీసీలు రాజ్యాధికారం లెక్కించుకోవాలని దంపుడు మాటలు చెప్పి పదవులు పొందిన అనంతరం వారి ఐక్యతను మరుస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు పేర్కొన్నారు పదవి పొందే వరకు బీసీల అభ్యున్నత లక్ష్యం అనే నేతలు ఆ పదవి పొందిన అనంతరం ఆయా పార్టీలకే కొమ్ముకాస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఎన్నికల్లో పోటీ చేయడానికి సీట్ కొనుక్కోవడానికి అయితే కోట్లరైపులు కోట్ల రూపాయలు కుమ్మరించే బీసీ నేతలు బీసీ ఉద్యమాల కోసం సంఘాల నిర్వహణ కోసం ఏ ఒక్క రూపాయి అందించకపోవడం సిగ్గుచేటు అన్నారు పైగా ఆదిపత్య కులాల దౌర్జన్యాలు అత్యాచారాలు బీసీల పైన చేసిన సందర్భాల్లోనూ వారికి న్యాయం జరిగే విధంగా కనీసం బీసీ నేతలు మాట్లాడకపోవడం సోషనీయమన్నారు ఈ కార్యక్రమంలో కొమ్మం కాంత కుమార్ కడలి శివరాం.సంసాని శ్రీనివాస్. బొంతు శ్రీనివాస్.విత్తనాల ప్రభాకర్.గుత్తులధర్మ. గుత్తుల నాగేంద్ర.చెట్టు రాంబాబు కాంద్రేగుల నరసింహ. పెచ్చెట్టి రాంబాబు మరియు విత్తనాల ప్రభాకర్ ఫాలోవర్స్ ఫ్రెండ్స్ సర్కిల్ తదితరులు పాల్గొన్నారు

# సీతానగరంలో వాలంటీర్ కువందనం కార్యక్రమం



**సీతానగరం /(దివ్య దర్శిని)** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలకేంద్రంలో ని పంచాయితీ ఆఫీసులో స్థానిక ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సతీమణి జక్కంపూడి రాజశ్రీ అధ్యక్షతన జగనన్న ఆశయసాధనకై పనిచేసిన వాలంటీర్లకు కృతజ్ఞతగా వారిని సత్కరించి సర్టిఫికెట్స్ అందజేసారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చల్ల మల్ల వెంకటలక్ష్మి, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న ,వైఎస్ఆర్సిపి నాయకులు సుజిరాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 3న 0-5 సంవత్సరాల మధ్య పిల్లలకు పోలియో నిరోధక టీకాలు



**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం**

**రాజవొమ్మంగి విశ్వం వాయిస్**

రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఉన్న ప్రతి పంచాయతీలో పుట్టిన ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో వ్యాక్సిన్ వేశారు పిల్లలకు వచ్చే అనేక వ్యాధుల్లో పోలియో ఒకటి ఇది వస్తే పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి కాళ్లు చేతులు వంకర అవుతాయి కొన్ని కేసుల్లో మెదడుకి కూడా వ్యాపిస్తుంది ఇలా అవయవాలకు వైకల్యం సంభవిస్తుంది ఇది అంటువ్యాధి కాదు దీన్ని రాకుండా చేయడానికి సింపుల్ ప్రాసెస్ ఉంది అదే చుక్కల మందు ఈ మందును పుట్టిన పిల్లలనుంచి 5 ఏళ్ల వయసులోపు పిల్లలకు ఏటా మార్చి 3న ఒక రోజు ఉచితంగా వేస్తారు.కాబట్టి దేశవ్యాప్తంగా పల్స్ పోలియో నిర్వహిస్తున్నారు.పోలియో బూతులు ఏర్పాటు చేశారు వాటిలో పిల్లలకు చుక్కల మందు వేస్తారు.తల్లిదండ్రులు తమ పిల్లల్ని అక్కడికి తీసుకెళ్లి తమ పిల్లలకు చుక్కలు ముందు వేయించుకోవాలి ఇంకా హెల్త్ సెంటర్లు అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలు లైబ్రరీలు బస్టాండ్లు పర్యటక ప్రాంతంలో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు అక్కడ కూడా చుక్కల మందు వేస్తారు.ఒకవేళ మీరు ఇవాళ మీ పిల్లలకు చుక్కల మందు వేయించలేకపోతే రేపటి నుంచి రెండు రోజులపాటు ప్రభుత్వం ఆరోగ్య సిబ్బంది.ఇంటింటికి సర్వే నిర్వహించి చుక్కలు వేసుకోని వారిని గుర్తించి వారికి వేస్తారు.అలాగని వారికోసం చూడవద్దు వీలైనంతవరకు ఇవాళ ఈ పని అయిపోయేలా ప్లాన్ వేసుకోండి జస్ట్ ఒక్క నిమిషంలో చుక్కలు వేసేస్తారు మీ పిల్లల కోసమే కదా మీరు అన్ని చేసేది కాబట్టి ఇవాళ వారి ఆరోగ్యం కోసం ఒక్క నిమిషం కేటాయించడం కష్టమేమీ కాదు కదా పిల్లలకు చుక్కల మందు వేశాక రెండు రోజుల పాటు కొంత ఇబ్బంది పడతారు అది చూసి తల్లిదండ్రులు టెన్షన్ పడవద్దు అని అధికారులు సూచించారు ఇది విజయవంతంగా చేస్తే పిల్లలు జీవితాంతం ఆరోగ్యంగా ఉంటారని చెబుతున్నారు.

# విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం



**సీతానగరం /విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామ పంచాయితీ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. స్థానిక ఎంపీటీసీ వుస్సే పోసమ్మ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాలు పూర్తయిన పిల్లలందరికీ పోలియో వ్యాక్సిన్ వేయడం జరిగిందని ఏ ఎన్ ఎం పద్మ జ్యోతి తెలిపారు. పంచాయతీలో 312 మంది పిల్లలు గాను 297 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని తెలిపారు. ఈరోజు పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలకు సోమవారం ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు వెంకట లక్ష్మి, మేరీ, అంగన్వాడి టీచర్ కుమారి ,ఏ ఎన్ ఎం పద్మజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన డా ఏస్ జి టి సత్య గోవింద్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లాలో సమర్ధవంతంగా పనిచేస్తూ పదోన్నతి పొందిన డా ఎస్ జీ టి సత్య గోవింద్ సేవలు అభినందనీయం అని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత, జెసి తేజ్ భరత్ లు పేర్కొన్నారు.



సోమవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో కలక్టర్ చేతుల మీదుగా సత్యగోవింద్ పదోన్నతి ఉత్తర్వులను అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, కొత్త జిల్లా ఏర్పాటు చేసిన రోజు నుంచి జిల్లా పశు సంవర్ధక అధికారి గా సత్యగోవింద్ సేవలు సమర్ధనీయం అన్నారు.అందరూ జిల్లా అధికారులను కలుపుకుని వెళ్ళిన తీరు , తెలుగు భాష ఔనిత్యాన్ని చాటేలా జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య విగ్రహ ప్రతిష్ట చెయ్యడం లో ఆయన ప్రత్యేక చొరవ చూపడం జరిగిందన్నారు. వైయస్ఆర్ కడప జిల్లా,పులివెందుల సూపర్ స్పెషాలిటీ పశువుల ఆస్పత్రి లో జాయింట్ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన సత్య గోవింద్ ను అభినందిస్తున్నట్లు జెసి తేజ్ భరత్ పేర్కొన్నారు.జగనన్న పాలవెల్లువ కేంద్రాల ఏర్పాటు, బల్క్ మిల్క్ యూనిట్ ఏర్పాటు చెయ్యడం లో ఆయన కృషి అభినందనీయం అన్నారు. అమ్మూల్ పాల సేకరణ లక్ష్యం సాధించడం లో సమన్వయంతో పని చేస్తూ, అధికారులకి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. డా ఎస్.జి.టి సత్యగోవింద్ ను అభినందించిన వారిలో డి ఆర్వో జీ. నరసింహులు, పర్యటన శాఖ ఆర్డీ వి. స్వామీ నాయుడు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు పి. సువర్ణ, ఎమ్. భాను ప్రకాష్, జిల్లా అధికారులు డి. బాలశంకర్ రావు, ఎస్. మాధవ రావు, డి. రాంబాబు, ఎస్. సుభాషిణి, డివి ప్రసాద్, ఎండి అలిముల్లా, ఎన్ వివి ఎస్ మూర్తి, వై. ఉమా మహేశ్వర రావు, ఎమ్. లక్ష్మణా చార్యులు, జి. పరుశురాం, ఎమ్ . సందీప్, వై.స్వాతి, కే ఎస్ జ్యోతి, పి ఎస్ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

# స్వంత నిధులతో మొక్కలు నాటిస్తున్న వైస్ చైర్మన్



**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్**

అమలాపురం గరిగుంట చెరువు చుట్టూ స్వంత నిధులతో మొక్కలు నాటిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ తిక్కిరెడ్డి వెంకటేష్. వాకింగ్ ట్రాకింగ్ చుట్టూ లైట్స్ లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నిధుల లేమితో ఈ పనులు చేపట్టలేదని త్వరలో పూర్తి చేస్తామని వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తిక్కిరెడ్డి వెంకటేష్ చిక్కం కిట్టు తదితరులు పాల్గొన్నారు

# సీతానగరం మండలం లంక ప్రాంతాల్లో సారా బట్టీలపై మెరుపు దాడి



**సీతానగరం/విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలంలో బొబ్బిల్లంక,ముగ్గళ్ళ గ్రామల లంక ప్రాంతాల్లో ఆరు సారా స్థావరాలపై స్థానిక ఎస్ఐ టి.రామకృష్ణ సిబ్బందితో కలిసి మెరుపు దాడులను చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ దాడులను చేపట్టినట్టుగా తెలిపారు. ఈ గ్రామాల లంక ప్రాంతాల్లో ఆరు సారా బట్టీలపై దాడి చేసి నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 8200 లీటర్లు పులిసిన బెల్లపు ఊటను గుర్తించి దానిని ధ్వంసం చేసినట్లుగా ఎస్ఐ విలేకరులకు తెలిపారు. సారా తయారీకి ఉపయోగించే 41వాటర్ డ్రమ్ములను మరియు సారా తయారీకి ఉపయోగించే పాత్రలను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ అన్నారు. అయితే పోలీసుల రాకతో సారా తయారీదారులు అక్కడి నుంచి పరారయ్యారు. ఎవరైనా అక్రమ మద్యం రవాణా చేసినా,అక్రమ మద్యం తయారీ చేసినా, కోడిపందాలు, పేకాట, జూదం, గంజాయి రవాణా వంటివి నిర్వహించినా 9440904832 ఈ ఫోన్ నంబర్ కు తెలియజేయాలని అన్నారు. అట్టి వారి సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని మహిళలు కోరుతూ, స్థానిక ఎస్సైని మహిళలు అభినందిస్తూ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# వారసత్వ సంపదను కాపాడుకోవాలి

## - విజ్ఞానయాత్రలో విద్యార్థులకు అవగాహన

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** సోమవారం రాజమహేంద్రవరం నగరంలోని వారసత్వ సంపద పై విద్యార్థులలో అవగాహన కలిగించడానికి స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర ఆనంకళాకేంద్రం వెనుక వీధిలో గల నేదునూరి వారి గ్రంథాలయం దగ్గర విద్యార్థుల వారసత్వ సంపద విజ్ఞానయాత్ర ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్టార్ జి. సుధాకర్ మరియు జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి కే.వాసుదేవరావు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించబడినది.

ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ జి. సుధాకర్ మరియు జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి కే. వాసుదేవరావులు వారసత్వ సంపద పరిరక్షణ కమిటీ సభ్యులతో కలిసి ప్రఖ్యాత కవి నేదునూరి గంగాధరం పంతులు విగ్రహానికి మరియు ప్రఖ్యాత చిత్ర కళాకారులు దామెర్ల రామారావుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కమిటీ కన్వీనర్ వి.ఎస్. ఎస్. కృష్ణకుమార్ మాట్లాడుతూ వారసత్వ సంపద గురించి నగరంలోని ప్రతి విద్యార్థికి తెలిసేటట్టు విద్యార్థులకు వారసత్వ సంపద విజ్ఞానయాత్ర ను రూపొందించిన టి.కే. విశ్వేశ్వర రెడ్డి ఎంతైనా అభినందనీయులని అన్నారు.

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్టార్ జి. సుధాకర్ మాట్లాడుతూ వారసత్వ సంపదను కాపాడి భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని దానికి తగ్గట్టుగా రాజమహేంద్రవరం లోని అధికారులు మరియు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.



తూర్పుగోదావరి జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి కే వాసుదేవరావు మాట్లాడుతూ వారసత్వ సంపద అంటే ఏంటి దానిని ఏ విధంగా పరిరక్షించుకోవాలి అనే విషయాలను విద్యార్థులకు క్షుణ్ణంగా అర్థమయ్యే రీతిలో బోధన చేశారు ఈ సందర్భంగా ఆయన రాజమహేంద్రవరంలో చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు.



యాత్రలో భాగంగా మొదటగా రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ కి చెందిన 300 మంది విద్యార్థులు సోమవారం నాడు ఉదయం నేదునూరి గ్రంథాలయం మరియు దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీని సందర్శించినారు. ఈ సందర్భంగా సభలో వక్తలు మాట్లాడుతూ రాజమహేంద్రవరం వారసత్వ సంపదలైన గౌతమి గ్రంథాలయం, దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీ, నేదునూరి గంగాధరం పంతులు గారి లైబ్రరీ, సంఘసంస్కర్త కందుకూర వీరేశలింగం పంతులు ఇల్లు, టౌన్ హాల్, ఆనంద గార్డెన్స్, చిత్రాంగి ప్యాలెస్, చిత్రాంగి ప్యాలెస్ క్రింద ఉన్న గృహ, హెవలాక్ బ్రిడ్జి మొదలగున్నవాటిని అందరం కలిసి పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందని అలాగే వీటిని భావితరాలకు చూపించేటట్టు తయారు చేయాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మద్దూరు శివ సుబ్బారావు,దేశిరెడ్డి బలరాంనాయుడు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుడిపూడి పార్థసారథి, మాదిరాజు శ్రీనివాసు,నెల్లి అప్పారావు,చుండ్రు వీరభద్రరావు, సివిల్ అప్పారావు, ఎస్.వి.వి. రెడ్డి, తోట సుబ్బారావు మరియు రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# పవన్ ఓడించేది జగన్ కాదు..చంద్రబాబే

**- చంద్రబాబును ఓడించేది జనసైనికులే - మధ్యలో నలిగిపోయేది మాత్రం పవన్ కళ్యాణ్**

**- రాజమండ్రి సిద్ధం' వైసీపీ సభలో కొడాలి, పేర్ని సంచలన వ్యాఖ్యలు - మళ్ళీ సీఎం అయ్యేది జగన్మోహన్ రెడ్డే**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రాన్ని చేజిక్కించుకునేందుకు నక్క జిత్తుల చంద్రబాబు రకరకాల నాటకాలు ఆడుతున్నాడని..ఆఖరికి తనతో నడిచే జనసేన పార్టీకి కూడా వెన్నుపోటు పొడవడానికి సిద్ధపడుతున్నాడని మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. జనసేన పవన్ కళ్యాణ్ ను ఓడించేందుకు జగన్మోహన్ రెడ్డి వ్యూహం పన్నుతున్నాడంటూ లేనిపోని ప్రచారాన్ని ఎల్లో మీడియా చేస్తోందని..కానీ పవన్ ను ఓడించడమే చంద్రబాబు లక్ష్యమన్నారు. సోమవారం రాత్రి నగరంలోని సుబ్రహ్మణ్యం మైదానంలో సిటీ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'రాజమండ్రి సిద్ధం' భారీ బహిరంగ సభ నిర్వహించారు. సభకు రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి మార్గాని భరత్ రామ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని హాజరై తమదైన ప్రసంగాలతో వైసీపీ కార్యకర్తలు, నగర వాసుల్లో ఉత్సాహం తీసుకొచ్చారు. కొడాలి నాని మాట్లాడుతూ పవన్ ను చంద్రబాబు ఓడిస్తారని, మరోవైపు తమ పార్టీకి తక్కువ సీట్లు ఇచ్చారనే అసంతృప్తితో రగిలిపోతున్న జనసైనికులు చంద్రబాబుకు వ్యతిరేకంగా పనిచేసి టీడీపీని, చంద్రబాబును ఓడించడం ఖాయమన్నారు. అంటే పైకి పొత్తు మిత్రులే కానీ..నిజానికి ఆ రెండు పార్టీలూ ఒకరికొకరు శత్రువులేనని..వీరిని ఓడించడానికి వైసీపీ ఎటువంటి ప్రయత్నం చేయనవసరం లేదన్నారు. సహజంగా ప్రతిపక్ష అభ్యర్థులను ఓడించడానికి ఎవరైనా ప్రయత్నిస్తారని, అందులో భాగంగా వైసీపీ అభ్యర్థులు నెగ్గేందుకు జగన్ వ్యూహాలు రచించుకోవడంలో తప్పేముందని కొడాలి ప్రశ్నించారు. గుంటల నక్కలతో పవన్ ప్రయాణం చేస్తున్నారని, ఎన్నికల ఫలితాలు వచ్చాక నిజం బయట పడుతుందన్నారు. చంద్రబాబుకు అధికారం కోసం వెన్నుపోటు పొడవడం అలవాటేనన్నారు. అటువంటి చంద్రబాబుకు జగన్మోహన్ రెడ్డిని చూసి భయపడి..జనసేన, బీజేపీతో కలిసి టీడీపీ పోటీ చేస్తోందే తప్ప సింగిల్‌గా రాలేదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, రాజమండ్రి నగరంలో ఎంపీ భరత్ చేసిన అభివృద్ధి చూసి మరోసారి జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయమని కొడాలి నాని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. టీడీపీ ఆదిరెడ్డి అప్పారావు వాలంటీర్ ను బెదిరించడం మగతనం కాదన్నారు. ఆడపిల్లను బెదిరించడం గొప్ప కాదన్నారు. మరో ముఖ్య అతిథి పేర్ని నాని మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో జరగనంత అభివృద్ధి, సంక్షేమం ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే జరిగిందంటే ఆ ఘనత జగన్మోహన్ రెడ్డిదన్నారు. ఈ అయిదు సంవత్సరాలలో పేదల బ్యాంకు ఖాతాలలో రూ. 2.55 లక్షల కోట్లు జగనన్న నేరుగా బటన్ నొక్కి వేశారని, చంద్రబాబు ఎప్పుడైనా వేశాడా అని ప్రశ్నించారు. 2014 ఎన్నికలలో హామీలు గుప్పించి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాడని, తీరా అధికారంలోకి వచ్చాక ప్రజ సంక్షేమం, అభివృద్ధి గాలి కొదిలేశాడని చంద్రబాబుపై ధ్వజమెత్తారు. మళ్ళా ఇప్పుడు హామీలిస్తున్నాడు..ఆ హామీలు అమలు చేయాలంటే దేశ బడ్జెట్ కూడా సరిపోదన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గ్రహించాలన్నారు. జగన్ విజన్ ఉన్న నాయకుడని, పేద, మధ్య తరగతి ప్రజలను అన్ని విధాలా ఆదుకోవాలనే సంకల్పంతో పాలన అందిస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు, ఆరోపణలు చేస్తున్నా సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా కొనసాగిస్తూ ప్రజల గుండెల్లో అభిమానం సంపాదించారని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా రేపు జరగబోయే ఎన్నికలలో వైఎస్సార్ సీపీ విజయం ఖాయమని, జగన్మోహన్ రెడ్డి సీఎం కావడం ఖాయమని పేర్ని జోస్యం చెప్పారు. విద్య, వైద్య రంగాలకు జగన్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా పేర్ని వివరించారు. సభాధ్యక్షుడు ఎంపీ మార్గాని భరత్ మాట్లాడుతూ దగాకోరు, అబద్ధాలకోరు చంద్రబాబుకు ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పక్క రాష్ట్రంలో తలదాచుకుంటూ ఏపీలో రాజకీయాలతో వ్యాపారం చేసే టీడీపీ చంద్రబాబు, జనసేన పవన్ ఈ రాష్ట్రానికి



అవసరం లేదన్నారు. పేదల ప్రభుత్వం, సంక్షేమ ప్రభుత్వం వైఎస్సార్ సీపీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. టీడీపీ ఎన్నికల సమయంలో ప్రజలను వంచించేందుకు కల్లబొల్లి మాటలు, వాగ్దానాలు గుప్పిస్తారని నమ్మవద్దు అన్నారు. పేదల జీవన ప్రమాణాలు మార్చేందుకు జగన్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని, అటువంటి మనసున్న జన నేతను మరోసారి సీఎం చేయాల్సిన అవసరం, బాధ్యత ప్రజలపై ఉందన్నారు. రాజమండ్రి లోక్‌సభ వైసీపీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ జనరంజక పాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డిని గెలిపించమని కోరారు.

**టీడీపీ నేత ఆదిరెడ్డిపై నిప్పులు చెరిగిన వైసీపీ నేతలు..**

రాజమండ్రి నగరంలో ఒక మహిళా వాలంటీర్ ను ఫోన్ చేసి బెదిరించిన టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుపై వైసీపీ నేతలు ఎంపీ భరత్, మాజీ మంత్రి కొడాలి నాని మండిపడ్డారు. ఆడపిల్లకు ఫోన్ చేసి వార్నింగ్ ఇవ్వడం మగతనం కాదని కొడాలి అన్నారు. రాజమండ్రిలో వాలంటీర్లు నా తోబుట్టువులతో సమానమని, పార్టీ కార్యకర్తలను కానీ, వాలంటీర్లను కానీ పల్లెత్తుమాట అన్నా సహించేది లేదని ఎంపీ భరత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, బీసీ జేఏసీ ఛైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ బీఎస్ గౌస్ లాజం, పార్టీ అబ్జర్వర్ రావిపాటి రామచంద్రరావు, రాజమండ్రి నగర వైసీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్లు వెంటనే వేయించండి

**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్**

భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాశిన ఫణింద్ర ఆధ్వర్యంలో సోమవారం బండారులంక హై స్కూల్ వద్ద ప్రధాన రహదారిపై స్పీడ్ బేకర్ల కొరకు స్పందన కార్యక్రమంలో డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్రతిరోజు ఈ గ్రామం మీదగా అనేక వేల మంది తరచూ ప్రయాణిస్తూ ఉంటారు, చుట్టుపక్కల, దూర ప్రాంతాలకు ఈ రహదారి ప్రధానమైన రహదారి అన్నారు. యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాశిన ఫణింద్ర మాట్లాడుతూ ఈ మధ్య నాలుగు రోజుల క్రితం అమలాపురం మీదుగా ప్రయాణిస్తున్న ఒక కారు అతివేగంగా ప్రయాణిస్తూ బండారులంక హై స్కూల్ దగ్గర ద్విచక్ర వాహనంపై అంబాజీపేట వైపు ప్రయాణిస్తున్న ఒక ప్రయాణికున్ని గుద్ది, హై స్కూల్ బయట తిను బండరాళ్లు అమ్ముతున్న ఒక వ్యక్తి ని, హైస్కూల్లో వంటలు చేస్తున్న ఆయాని, వాళ్ళిద్దరి మీద నుంచి దూసుకుంటూ వెళ్లి హై స్కూల్ గోడని గుద్దుకుని ఆగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు కి కూడా తీవ్రంగా గాయపడడం జరిగింది. మరి కొద్ది క్షణాలు ఆగితే హై స్కూల్ విడిచి పెట్టే సమయం అవుతుంది ఆ సమయంలో కనుక ఆ ప్రమాదం జరిగి ఉంటే ఎంతోమంది చిన్న పిల్లలు ప్రమాదానికి గురి కాబడును. తలుచుకుంటేనే భయం వేస్తుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చీకురుమల్లి శ్రీనివాస్ రావు, యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు శివాజీ, జిల్లా



ఉపాధ్యక్షులు నందూరి శ్రీరామ్, జిల్లా అర్ టి ఐ కన్వీనర్ అరిగేల తేజ వెంకటేష్, యువమోర్చ రూరల్ అధ్యక్షులు కూడుపూడి వెంకట్, యువమోర్చ టౌన్ సెక్రటరీ సొరపల్లి శివ, కాటా మధు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించారు

# డా.డి.ఎస్.అరుణ్ కుమార్ చే ప్రపంచ వినికిడి దినోత్సవ సదస్సు

**- నవజాత శిశువు వినికిడి పరీక్ష ఆవశ్యకత**

**- వైఎస్అర్ ఆరోగ్యశ్రీ ద్వారా కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషను అంజన విద్యాలయలో పూర్తి ఉచితంగా**

**- ఇరవైకి పైగా కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు నిర్వహించిన డా.డి.ఎస్. అరుణ్ కుమార్**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అంజన వైద్యాలయ అధినేత డా.డి.ఎస్. అరుణ్ కుమార్ ప్రపంచ వినికిడి దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం నాడు సదస్సు నిర్వహించారు. ఈ సద్దస్సులో పిడియాట్రీషియన్స్ మరియు ఈ ఎన్ టీ వైద్యులకు సిఎంఈ నిర్వహించారు. ఇందులో నవజాత శిశువు వినికిడి పరీక్ష అంటే మూడు నెలలలోపు పిల్లలకు వినికిడి పరీక్ష చెయ్యడం ఆవశ్యకతని వివరించారు. పుట్టుకతో చెవిటి మూగ పిల్లలకు అధునాతన కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషను ఇప్పుడు మన రాజమండ్రి అంజన విద్యాలయలో అందుబాటులో ఉందని తెలిపారు. గతంలో ఇటువంటి వైద్యం కోసం పెద్ద పెద్ద నాగరాలకు వెళ్ళవలసి వచ్చేదాని గుర్తు చేశారు. అత్యంత ఖరీదైన ఈ ఆపరేషన్ కు గతంలో సుమారు ఎనిమిది నుండి పది లక్షల ఖర్చు చేయవలసి వచ్చేదని.. ఇప్పుడు ఈ ఆపరేషన్ మనందరికీ అందుబాయిలో పూర్తిగా ఉచితంగా వైఎస్అర్ ఆరోగ్యశ్రీ ద్వారా అంజనా విద్యాలయ లో జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకూ సుమారు ఇరవై మంది పిల్లలకు ఈ ఆపరేషను అంజన విద్యాలయలో విజయవంతంగా నిర్వహించమని ఈ సందర్భంగా తెలిపారు. ఆపరేషన్ చేసే విధానమును, పరికరాలు, ఎలాంటి పిల్లలకు ఇది అవసరం వంటి విషయాలను సదస్సుకి వచ్చిన వైద్యులకు వివరించారు.



# ముస్లింల సంక్షేమానికి ముందుంటా

**-షాదీ ఖానాకు ఎంపీ నిధులు రూ.50 లక్షలు**

**-వెల్లువెత్తిన విరాళాలు**

**-ఆవరోడ్డులో షాదీ ఖానాకు శంకుస్థాపన చేసిన ఎంపీ భరత్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నిరంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెనుక ఉంటూ జగన్మోహన్ రెడ్డికి మద్దతునిస్తున్న ముస్లిం మైనారిటీ సోదరులకు ఏమి చేసినా ఎంత చేసినా తక్కువేనని రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ మార్గాని భరత్ రామ్ అన్నారు. ముస్లిం సోదర సోదరీమణుల సంక్షేమానికి ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సోమవారం నగరంలోని తాడితోట ఆవరోడ్డులో ఉన్న పాత మేకల కబేళా స్థలంలో ముస్లిం మైనారిటీల షాదీ ఖానాకు 1500 గజాల స్థలాన్ని కేటాయించి, షాదీ ఖానా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ మయాన జకియా ఖానం, రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ బీఎస్ గౌస్ లాజం, ఎంపీ భరత్ ముఖ్య అతిథులుగా విచ్చేసి శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ భరత్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్సార్, ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ముస్లిం సోదర సోదరీమణులు అంటే ఎంతో అభిమానం అన్నారు. జగన్ సర్కార్ ముస్లింల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జగనన్న అడుగు జాడల్లో నడుస్తున్న నేను కూడా నగరంలో ముస్లింల కష్ట నష్టాల్లో మీ కుటుంబంలో ఒక బిడ్డగా ఉండి ఆదుకుంటానన్నారు. రాజమండ్రి నగరంలో టీడీపీ లోకల్ నేతలు షాదీ ఖానా శంకుస్థాపన అడ్డుకునేందుకు రకరకాలుగా ప్రయత్నించారు అన్నారు. ముస్లిం మైనారిటీలకు షాదీ ఖానాకు స్థలం కేటాయించకూడదా, వారి శుభ కార్యక్రమాలకు షాదీ ఖానా నిర్మించకూడదా.. ఇదేమి దారుణమని అన్నారు. టీడీపీ నేత ఆదిరెడ్డి అప్పారావు తన బినామీ మనుషులను పంపి రాద్ధాంతం చేయడం చూస్తుంటే..ముస్లింలపై టీడీపీ ఏ విధంగా కక్ష సాధింపు చర్యలకు దిగుతోందో అర్ధం అవుతోందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ బీఎస్ గౌస్ లాజం రాజమండ్రి నగరంలోని ముస్లిం సోదరులంతా ఏకాభిప్రాయంతో సిటీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ కు మద్దతునిచ్చి, అఖండ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత, అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అరీఫ్, వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు ఆరిఫుల్లా ఖాన్,పలువురు ముస్లిం ప్రముఖులు, ముస్లిం సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాత కబేళా ను తరలించిన ప్రాంతంలో హైస్కూల్ కట్టాలి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక 16 వ వార్డ్ అవరోడ్ పాత కబేళా ప్రాంతంలో హైస్కూల్ కట్టాలని డిమాండ్ చేస్తూ మాజీ కార్పొరేటర్ కిలపర్తి శ్రీను ఆధ్వర్యంలో వీరభద్ర నగర్,శాంతిపురం, రెల్లి ప్రజలు సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు.సింగవరపు సత్యనారాయణ, బుంగ దావీదు,బుంగా ఏలియా, మూడేల్ల చంటి,బుంగ రమేష్, వీరమల్లు ఆదినారాయణ, బి కుమార్, వెంకటరమణా గండ్రెడ్డి, భవాని శంకర్, జామశెట్టి లక్ష్మీ,దొడ్డి అప్పల నరసమ్మ తదితరులు పాల్గొన్నారు. షాదీఖానా వద్దు, హైస్కూలు కావాలి అంటూ నినదించారు



ఈసందర్భంగా కిలపర్తి శ్రీను మాట్లాడుతూ ఇక్కడ మేకల కబేళా ఉండకూడదు అని స్థానికుల కోరిక మేరకు ఇక్కడ నుంచి మార్చారని,ఆవ రోడ్డుని 100అడుగులకు విస్తరించి పాత కబేళా ప్రాంతంలో హైస్కూల్ కడతామని, విస్తరణలో ఇళ్ళు కోల్పోయిన వారికి న్యాయం చేస్తామని ఇల్లు నిర్మాణం చేస్తామని గత ప్రభుత్వంలోనే హామీ ఇచ్చారని పేర్కొన్నారు.ఈలోగా ప్రభుత్వం మారిందని, అయినా ఎంపీ కూడా హామీ ఇచ్చారని, అయితే ఇప్పుడు ఆస్థలం షాదీఖానాకు కేటాయించి,ప్రారంభపనులకు శంకుస్థాపన చేయడం తగదని పేర్కొన్నారు. ఇది కూడా ఓట్ల కోసం ఎన్నికల సమయంలో చేస్తున్న కార్యక్రమంగా ఆయన పేర్కొన్నారు. దయచేసి షాదీఖానా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరారు. నిరసన ప్రదర్శన చేపట్టే ప్రాంతంలో పోలీసులు హుటాహుటిన చేరుకుని సమస్య ను తెలుసుకున్నారు.

సినీ వాయిస్ CINEMA

## బాలనటి నుంచి హాలీవుడ్ స్థాయికి అవంతిక

**తెలుగులో పలు హిట్ చిత్రాల్లో బాలనటిగా కనిపించిన అవంతిక**

**ప్రస్తుతం హాలీవుడ్ ప్రాజెక్టులతో బిజీ**

**భారతీయులు కూడా హాలీవుడ్ లో రాణిస్తున్నారని వెల్లడి**

**హాలీవుడ్ లో చాన్సుల కోసం యుద్ధం చేయాల్సి ఉంటుందని వ్యాఖ్యలు**



బాలనటిగా బ్రహ్మోత్సవం, అజ్ఞాతవాసి, ప్రేమమ్, రారండోయ్ వేడుక చూద్దాం వంటి చిత్రాలలో తన టాలెంట్ తో అందరినీ ఆకట్టుకున్న తెలుగమ్మాయి అవంతిక వందనపు. నాటి బాలనటి ఇప్పుడు యువ తారగా హాలీవుడ్ స్థాయికి ఎదగడం విశేషం. ప్రస్తుతం అక్కడ పలు ప్రాజెక్టులతో అవంతికి బిజీగా ఉన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర అంశాలను పంచుకున్నారు. మన దేశ నటులు హాలీవుడ్ లో కూడా రాణిస్తుండడం సంతోషదాయకం అని పేర్కొన్నారు. హాలీవుడ్ లో అవకాశాలు దక్కించుకోవడం చాలా కష్టం అని అవంతిక అభిప్రాయపడ్డారు. ఒక్క చాన్స్ దక్కించుకోవాలంటే ఓ యుద్ధం చేసినంత పనవుతుందని అన్నారు. మన చిత్ర పరిశ్రమతో పోల్చితే హాలీవుడ్ ఇండస్ట్రీ భిన్నంగా ఉంటుందని, మన టాలెంట్ ను నిరూపించుకోవడమే కాదు, బంధుప్రీతి, వర్ణవివక్ష వంటి సమస్యలను కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని అవంతిక వివరించారు. తాను బాలనటిగా తెలుగులో నటించిన సమయంలో సమంత, కాజల్ తనను ఎంతో బాగా చూసుకున్నారని, సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపడుతున్న సమంతను తాను స్ఫూర్తిగా తీసుకుంటానని వెల్లడించారు.

## బీచ్ ఫోటోలతో మతి పోగొడుతోంది ఈ అమ్మడు...

హిందీ లో చేసిన సినిమాలు తక్కువే అయినా కూడా స్టార్ హీరోయిన్స్ కి ఉన్న ఫాలోయింగ్, గుర్తింపు ఉంది వెండి తెరపై ఎంట్రీ ఇచ్చి, అక్కడ నుంచి బుల్లి తెరపై పరిచయం అయ్యి ప్రస్తుతం అక్కడ ఇక్కడ మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ షామా సికిందర్. ఈ అమ్మడు హిందీ లో చేసిన సినిమాలు తక్కువే అయినా కూడా స్టార్ హీరోయిన్స్ కి ఉన్న ఫాలోయింగ్, గుర్తింపు ఉంది. మరో మాయ సామీ! తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేసి అలరించింది. ఈసారి సముద్రపు ఒడ్డున సేద తీరుతూ ఉన్నట్లుగా ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. గతంలో పలు సార్లు బికినీ తో ఫోటోలకు ఫోజ్ ఇచ్చిన ఈ అమ్మడు ఈసారి అంతకు మించి అన్నట్లుగా కవ్విస్తోంది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు మంచి అందం ఈమె సొంతం అని, అందుకే నాలుగు పదుల వయసు లో కూడా ఇంత అందం కేవలం ఈమెకే సాధ్యం అన్నట్లుగా అభిమానులు కామెం



## గోల్డ్ డిజైన్‌లో జాన్వీ జివ్వుమనిపిస్తోందే!



జాన్వీకపూర్ కెరీర్ జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. బాలీవుడ్..టాలీవుడ్ అంటూ రెండు భాషల్ని దున్నేస్తుంది 'దేవర' రిలీజ్ కాకుండానే తెలుగు నాట తనేంటో నిరూపిస్తుంది. మామ్ ఇమేజ్ తో అవకాశాలు దక్కించుకుంటుందా? తన ప్రతిభని గుర్తించి ఇస్తున్నారా? అన్నది తెలియదు గానీ జాన్వీ ఖాతాలో మాత్రం అన్నీ స్టార్ హీరోల చిత్రాలే కనిపిస్తున్నాయి. మామ్ ఇమేజ్ తోనే దక్కించుకుంటుంది? అన్నది ఓ సెక్షన్ ఆడియన్స్ అనుకుంటున్నా? అలా దక్కించుకోవడం అంత సులభమైన విషయం. / మామ్ బ్రాండింగ్ ఎంత తన మీద ప్రభావం చూపినా ట్యాలెంట్ లేకపోతే అవకాశాలివ్వరు. ఆ విషయంలో జాన్వీ ముందే అలెర్ట్ అయింది. బాలీవుడ్ లో ప్రూవ్ చేసుకోవడంతోనే ఇక్కడా అవకాశాలు దక్కుతు న్నా యన్నది మరికొంత మంది వాదన. ఆ వాదనలు ఎలా ఉన్నా తెలుగు నాట ఆరంభమే పాన్ ఇండియా చిత్రాలు ఒడిసి పట్టుకోవడం అన్నది అన్నింటిని మించిన గొప్ప అవకాశం . ఇంకా చెప్పాలంటే బాలీవుడ్ కంటే గొప్ప లాంచింగ్ తెలుగులో నే దక్కింది అన్నది వాస్తవం. హిందీలో %--%ధడక్%--% చేసిన సమయంలో అందులో హీరో కొత్తోడు. కానీ తెలుగులో తొలి సినిమానే యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో నటించే ఛాన్స్ అందుకుంది. ఎన్నో సినిమాలు చేసిన అనుభవం ఉన్న స్టార్ సరసన జాన్వీని ఎంపిక చేయడం అంటే గొప్ప విషయమే. ఆ సంగతి పక్కనబెడితే జాన్వీ ఫ్యాషన్ ఎంపికల గురించి చెప్పాల్సిన పనిలేదు. నటిగా మ్యాకప్ వేసుకోవడానికి ముందే అమ్మడు నెట్టింట భారీ ఫాలోయింగ్ సంపాదించింది. తనదైన మార్క్ ఎంపికలతో సోషల్ మీడియాలో దూసుకుపోయింది. నటి అయిన తర్వాత ఆ వేగం ఏ స్థాయికి చేరిందో చెప్పాల్సిన పనిలేదు. తాజాగా అమ్మడు న్యూ డిజైన్ లో తళకులీని పిక్ ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. అందులో అమ్మడు గోల్డ్ కలర్ పొడి డిజైన్ లో తళకు లీనింది. అమ్మడు స్కిన్ టోన్ డ్రెస్ లో కలిసిపోయింది. బ్యాక్ గ్రౌండ్ లోనే అదే కలర్ తో నిడిపోయింది. ఇంకే ముందు పిక్ అంతా గోల్డ్ మయం అయింది. ఈ సెషల్ జాన్వీ పూర్తిగా డ్రెస్ ఎలివేషన్ పైనే దృష్టి పెట్టింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది.

క్రీడా వాయిస్



## ఐపీఎల్‌కు ఎంఎస్ ధోనీ గుడ్‌బై..

**ఫేస్‌బుక్‌లో ఆసక్తికర పోస్ట్**

**కొత్త సీజన్, కొత్త పాత్ర కోసం**

**వేచిచూడలేకపోతున్నానంటూ ధోనీ పోస్ట్**

**రిటైర్ కాబోతున్నాడని ఊహాగానాలు**

**కోచ్‌గా లేదా మెంటార్‌గా వ్యవహరించనున్నాడని**

**అభిప్రాయపడుతున్న ఫ్యాన్స్**

చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఐపీఎల్‌కు గుడ్‌బై చెప్పనున్నాడా? 2024 సీజన్‌లో కొత్త పాత్రలో కనిపించనున్నాడా? అనే సందేహాలు రేకెత్తించేలా ఫేస్‌బుక్ వేదికగా టీమిండియా మాజీ దిగ్గజం ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. "కొత్త సీజన్, కొత్త పాత్ర కోసం వేచిచూడలేకపోతున్నాను. వేచి ఉండండి" అంటూ ఫేస్‌బుక్‌లో ధోనీ పెట్టిన పోస్టు అతడి రిటైర్మెంట్‌పై ఊహాగానాలకు తెరతీసింది. ధోనీ చెన్నై జట్టు కెప్టెన్‌గా వ్యవహరించున్నాడా? లేక ఇంకేదైనా పాత్ర పోషించనున్నాడా? అనే చర్చ మొదలైంది. కోచ్ గా వ్యవహరించబోతున్నారా?.. అని పలువురు నెటిజన్లు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. మెంటార్‌గా పని చేస్తారంటూ మరికొందరు కామెంట్లు పెడుతున్నారు. ధోనీ రిటైర్మెంట్‌ను ఊహించామని, చెన్నై సూపర్ కింగ్స్‌కు కొత్త కెప్టెన్ రాబోతున్నాడని మరికొందరు ఫ్యాన్స్ పేర్కొన్నారు. ాగా ఐపీఎల్-2024లో ఎంఎస్ ధోనీ ఆడతాడని అంతా భావించారు. 2023లోనే రిటైర్మెంట్ ఉంటుందని అంచనా వేసినప్పటికీ ధోనీ నుంచి ప్రకటన వెలువడలేదు. గత సీజన్‌లో ధోనీ నాయకత్వంలో చెన్నై సూపర్ కింగ్స్ టైటిల్ విజేతగా నిలిచింది. ఆ తర్వాత ధోనీ మోకాలి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఇటీవలే అతడి ప్రాక్టీస్‌కు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. దీంతో 2024 సీజన్‌లో ఆడడం ఖాయమని అంతా భావించారు. ఈ సమయంలో ధోనీ పెట్టిన పోస్టు క్రికెట్ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. కాగా చెన్నై సూపర్‌కింగ్స్‌ని ధోనీ ఐదుసార్లు టైటిల్ విజేతగా నిలిపాడు. ఐపీఎల్-2023 ఫైనల్ మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ.. అభిమానుల ప్రేమ కోసం ఆటను కొనసాగిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే.

## మార్చి 22 నుంచి ఐపీఎల్... హైదరాబాద్‌లో వాలిపోతున్న సన్ రైజర్స్ ఆటగాళ్లు

**ఐపీఎల్ తాజా సీజన్ కు సన్నాహాలు**

**ప్రాక్టీసు షురూ చేస్తున్న సన్ రైజర్స్**

**ఈసారి కొత్త కెప్టెన్, కొత్త కోచ్**

**నేతృత్వంలో సన్ రైజర్స్**

**మార్చి 23న కోల్ కతాతో తొలి**

**మ్యాచ్ ఆడనున్న సన్ రైజర్స్**




కొత్త కెప్టెన్, కొత్త కోచ్ తో ఈసారి ఐపీఎల్ లో సత్తా చాటాలని సన్ రైజర్స్ హైదరాబాద్ ఉరకలేస్తోంది. సన్ రైజర్స్ సారథిగా ఆసీస్ స్టార్ ప్యాట్ కమిన్స్ ను నియమించిన యాజమాన్యం... కోచ్ గా కివీస్ స్పిన్ దిగ్గజం డానియల్ వెటోరీని తీసుకువచ్చింది. బౌలింగ్ కోచ్ గా న్యూజిలాండ్ కే చెందిన జేమ్స్ ఫ్రాంక్లిన్ బాధ్యతలు స్వీకరించాడు. జట్టుకు కొత్త రూపం వచ్చిన నేపథ్యంలో, ఐపీఎల్-2024లో సరికొత్త సన్ రైజర్స్ ఆవిష్కృతం కావడం ఖాయమని యాజమాన్యం ధీమా వ్యక్తం చేస్తోంది.

ఇక, ఐపీఎల్ తాజా సీజన్ మార్చి 22న ప్రారంభం కానుండగా, సన్ రైజర్స్ ఆటగాళ్లు హైదరాబాద్ చేరుకుంటున్నారు. ఈ మేరకు సన్ రైజర్స్ యాజమాన్యం సోషల్ మీడియాలో పేర్కొంది. హోమ్ కమింగ్ కాదు... ఫ్లేమ్ కమింగ్ అంటూ రగిలే కాంక్షను వెల్లడించింది. ఈ సీజన్ లో సన్ రైజర్స్ తన తొలి మ్యాచ్ ను మార్చి 23న కోల్ కతా నైట్ రైడర్స్ తో ఆడనుంది.

కమిన్స్, ట్రావిస్ హెడ్, మార్ క్రమ్, క్లాసెన్, గ్లెన్ ఫిలిప్స్, మార్కో యన్సెన్, వనిందు హసరంగ వంటి విదేశీ ఆటగాళ్లతో సన్ రైజర్స్ బలంగా కనిపిస్తోంది. స్వదేశీ ఆటగాళ్లలో మయాంక్ అగర్వాల్, అభిషేక్ శర్మ, అబ్దుల్ సమద్, రాహుల్ త్రిపాఠి, వాషింగ్టన్ సుందర్, భువనేశ్వర్ కుమార్, నటరాజన్, ఉమ్రాన్ మాలిక్, ఉనద్కట్ గమనించదగ్గ ఆటగాళ్లు.

**ఐపీఎల్-2024 సీజన్ కోసం సన్ రైజర్స్ జట్టు ఇదే..**

ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), ఐడెన్ మార్ క్రమ్, మయాంక్ అగర్వాల్, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, అన్మోల్ ప్రీత్ సింగ్, అబ్దుల్ సమద్, రాహుల్ త్రిపాఠి, అభిషేక్ శర్మ, వనిందు హసరంగ, మార్కో యన్సెన్, గ్లెన్ ఫిలిప్స్, షాబాజ్ అహ్మద్, వాషింగ్టన్ సుందర్, ఆకాశ్ సింగ్, ఫజల్ హక్ ఫరూఖీ, భువనేశ్వర్ కుమార్, మయాంక్ మార్కండే, టి.నటరాజన్, ఉమ్రాన్ మాలిక్, జయదేవ్ ఉనద్కట్, జాతవేద్ సుబ్రమణియన్, నితీశ్ కుమార్ రెడ్డి, సన్వీర్ సింగ్.

## చరిత్ర సృష్టించిన భారత టిటి జట్లు

**పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత**

న్యూఢిల్లీ: భారత టేబుల్ టెన్నిస్(టిటి) టీమ్ జట్లు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించి చరిత్ర సృష్టించాయి. ఒలింపిక్స్‌కు టీమ్ విభాగంలో పురుషుల, మహిళల జట్లు అర్హత సాధించడం ఇదే తొలిసారి. ప్రపంచ టిటి ర్యాంకింగ్స్ ఆధారంగా ఈ రెండు జట్లు ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించాయి. గత నెలలో బూసాన్ వేదికగా జరిగిన ప్రపంచ టీమ్ ఛాంపియన్‌షిప్‌కు భారత పురుషుల, మహిళల టీమ్ జట్లు ఫైనల్‌కు చేరడంతో ర్యాంకింగ్స్‌లోనూ ఎగబాకాయి. పురుషుల, మహిళల జట్లు ప్రపంచ టిటి ర్యాకింగ్స్‌లో పురుషుల జట్టు 7వ ర్యాంక్‌లో నిలువగా.. మహిళల జట్టు 13వ స్థానంలో నిలిచింది. భారత్‌తోపాటు పోలండ్(12), స్వీడన్(15), థారులాండ్ కూడా పారిస్ ఒలింపిక్స్‌కు ర్యాంకింగ్స్ ఆధారంగా బెర్త్ దక్కించుకున్నాయి.





విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com